# అధికారుల మధ్య కొరవడిన సమన్వయం

**- ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి**



**కమలాపురం, నవంబరు 8, ప్రభాతవార్త:** గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కమలాపురం నియోజకవర్గం చదిపిరాళ్లలో ప్రజలతో కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి వారికి ప్రభుత్వం ద్వారా అందిన పథకాలు వివరిస్తూ వారి సమస్యలు తెలుసుకుంటూ ఉండగా ఒక వృద్ధురాలు తనకు పెన్షన్ రావడం లేదని, తన భర్త చనిపోయి 6 నెలలు కావస్తున్నా ఇంత వరకు తనకు పెన్షన్ రావడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తేవడంతో అక్కడికి అక్కడే అధికారులతో మాట్లాడుతూ మీ మధ్య సరైన కోఆర్డినేషన్ ఉన్నట్లు లేదని, వ్యక్తి చనిపోతే డెత్ సర్టిఫికెట్ ఇవ్వడానికి ఇన్ని నెలలు ఎందుకు పట్టిందని అడగగా అధికారులు పొంతనలేని సమాధానాలు చెప్పగా సమస్య సిబ్బందిదే అని గుర్తించిన ఎమ్మెల్యే వెంటనే సమస్యలు పరిష్కరించాలని వీఆర్‌వో, పంచాయతీ సెక్రటరీ, వాలంటరీ, సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. 50 ఇళ్లకు ఒక వాలంటీర్, 2వేల మందికి ఒక సచివాలయం ఎందుకు అని అధికారులను ప్రశ్నించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, నాయకురాళ్లు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

బుధవారం 09 నవంబర్ 2022


# భూ సమస్యలకు సంబందించి క్షేత్ర స్థాయిలో పర్యటించిన జెసి



**రాయచోటి.నవంబర్ 08 ప్రభాతవార్త** భూ సమస్యలకు సంబందించి జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా మంగళవారం క్షేత్ర స్థాయిలో పర్యటించారు. రాయచోటి మండలం మాసాపేట గ్రామంలో స్పందనలో వచ్చిన భూ అర్జీ సమస్యకు సంబందించి సర్వే నంబర్ 441 లో స్థలం వివరాలను జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సర్వే నంబర్‌లో ఎన్ని ఎకరాల విస్తీర్ణం తదితర వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అక్కడ స్థల మ్యాప్‌ను ఆమె పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ వెంట రాయచోటి ఆర్‌డివో రంగస్వామి, తహాశీల్దార్ రవిశంకర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


# వసతి గృహా విద్యార్థులకు కడుపునిండా భోజనం కరువు

- ★ వసతి గృహా విద్యార్థులకు కడుపునిండా బోజనం కరువు
- ★ మూడు ముక్కల చికెన్‌తో సర్దుబాటు
- ★ వంట చేసేది 60 మందికి వచ్చింది 45 మందికి
- ★ నిరుత్సాహానికి గురి అవుతున్న విద్యార్థులు
- ★ చీకటిలో భోజనాలు - పర్యవేక్షణ కరువు



విద్యార్థులకు వడ్డించిన మూడు ముక్కలు

**బద్వేలు నవంబర్ 8 ప్రభాతవార్త:** వసతి గృహంలో విద్యార్థులకు కడుపునిండా బోజనం పెట్టి ఇంటి వాతావరణాన్ని కల్పించి మంచి విద్యాభోదన అందించేలా చర్య తీసుకోవాలని ప్రభుత్వం వసతి గృహాలకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది. అయితే మన వసతి గృహా అధికారులు వారికి నచ్చినటుగా వ్యవహారిస్తున్నారే తప విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నట్లు కనిపిస్తుంది. పట్టణంలోని నెల్లూరు రోడ్డులో గల ఎస్‌సి బాలుర 1 వసతి గృహంలో మంగళవారం చికెన్, కలర్‌రైస్, గోవాకు, మజ్జిన ఇవ్వాలని మెన్‌లో ఉన్నది. మెన్ ప్రకారం అధికారులు విద్యార్థులకు అందిస్తున్న దానిలో కడుపు నిండా భోజనం పెట్టక పోవడం వల్ల పలు విమర్శలు వినిపిస్తున్నాయి. వసతి గృహంలో 60 మందికి వంట వండామని వంట మనిషి చెప్పినప్పటికి 45 మందికే చికెన్ పూర్తి చేసారు. అది కూడ చిన్న తరగతి విద్యార్థులకు రెండు ముక్కలు పెద్ద తరగతి విద్యార్థులకు మూడు ముక్కలు మాత్రమే చికెన్ వేయడం పట్ల విద్యార్థులు నిరుత్సాహానికి గురి అయ్యారు. వసతి గృహంలో ఏది పెడితే అది తినాలి అన్నట్లుగా వారి బాధ కనుపడుతుంది. సరైన భోజనం లేక పోవడమే కాక వారానికి రెండు సార్లు పెట్టే చికెన్ విషయంలో కూడా అధికారులు నిర్లక్ష్యం చూపితే వారి పరిస్థితి ఏమిటి, ఇంటి దగ్గర సంతృప్తిగా భోజనం చేసే విద్యార్థులకు అలాంటి భోజనమే చేయాలని వారి కడుపు నిండాలని ప్రభుత్వం చెప్తుంటే వసతి గృహంలో మాత్రం వాటికి భిన్నంగా కడపునిండా భోజనం పెట్టకపోవడం పై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి రోజు 60 మందికి పైగా వస్తున్నారని చెప్పే అధికారులకు అక్కడ పని చేసే సిబ్బందికి మంగళవారం 45 మంది వచ్చినప్పుడు తృప్తిగా ఎక్కువ చికెన్ పెట్టాలి కదా దీనిని బట్టి చూస్తుంటే చికెన్ తక్కువ మందికి చేసినట్లు కనబడుతుంది. మంగళవారం, ఆదివారం రెండు రోజులు విద్యార్థులకు చికెన్ పెడతారు. దీనికి తోడు కాలేజికి సంబంధించిన విద్యార్థులు కూడ మంగళవారం ఇక్కడే భోజనం చేశారు. దీనిని బట్టి కాలేజి వసతి గృహంలో విద్యార్థుల సంఖ్య తగ్గిపోతుంది. వసతి గృహం


విద్యార్థుల పళ్ళెంలో కనిపించని చికెన్


కటిలో భోజనం చేస్తున్న విద్యార్థులు

లెక్కలేకే కాలేజి విద్యార్థులను సరిబెట్టరు. చికెన్ అంటే ఎవరికైనా ప్రీతి. వసతి గృహంలో విద్యార్థులు మంగళవారం ఎప్పుడు వస్తుందా అని ఎదురు చుస్తున్నారు. మన ఇంటిలో పిల్లలకు కూడా మూడు ముక్కలే పెడతారా వసతి గృహం కాబట్టి మూడు ముక్కలే లేకుండా గెంటా నిండా చికెన్ సంతృప్తిగా పెట్టచు కదా.. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టికోక పోవడం దురదృష్టకరం. పర్యవేక్షణ కరువైందని దీనిని బట్టి చూస్తుంటే అర్థమవుతుంది. విద్యార్థులకు కడుపు నిండా భోజనం పెట్టని వసతి గృహాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుతున్నారు.

# రాయచోటి మున్సిపాలిటి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయండి -కలెక్టర్ గిరీషా పిఎస్



**రాయచోటి.నవంబర్ 08 ప్రభాతవార్త** రాయచోటి మున్సిపాలిటీలో జరిగే అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మున్సిపాలిటి అధికారులను, రెవెన్యూ శాఖ అధికారులను కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. మంగళవారం కలెక్టర్‌రేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రాయచోటి మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనుల సమీక్షా సమావేశం నిర్వహించారు. హరితా హోటల్ ఎంఐజి లేఅవుట్‌లకు భూమి కేటాయించేలా చర్యలను తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వెలిగల్లు ప్రాజెక్ట్ కింద 98 కోట్ల రూపాయలకు నీటి సరఫరాలో మంచి పురోగతి ఉందని అధికారులు చెప్పారు. ఎస్‌ఎన్ కాలనీ సాయిబాబా గుడి పక్కన పార్క్ పనులు కూడా పురోగతిలో ఉన్నాయని చెప్పారు. కడప రింగ్‌రోడ్డు సర్కిల్ అభివృద్ధికి కార్పొరేట్ సోసల్ రెస్పాన్స్‌బులిటీ నిధులను వినియోగిస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. క్రికెట్ స్టేడియం నిర్మాణ పురోగతిని అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇటీవల రాయచోటికి మంజూరయిన శిల్పారామం నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని సమకూర్చాలని కలెక్టర్ సంబందిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో రాయచోటి మున్సిపల్ కమీషనర్, రాయచోటి తహాశీల్దార్ తదితరులు పాల్గొన్నారు.

**-టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేయండి:**

పట్టణ ప్రాంత పేదల సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు వెంటనే అందజేయాలని కలెక్టర్ గిరీషా పిఎస్ మున్సిపల్ కమీషనర్‌ను, కాంట్రాక్టర్‌లను ఆదేశించారు. టిడ్కో ఇళ్లపై మంగళవారం అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ టిడ్కో ఇళ్లలో మౌళిక వసతులు యుద్ధ ప్రాతిపదిక కల్పించాలన్నారు. రోడ్డు పనులు కూడా వేగవంతం చేయాలని ఇప్పటి వరకు ఎన్ని ఇళ్లు పూర్తయయ్యాయి, ఎన్ని కావలసి ఉందాయని మున్సిపల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్నవాటిని వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 77 మంది లబ్ధిదారులు ఇళ్లకు సంబందించి లోన్ కట్టాలని బిల్డింగ్ నిర్మాణ పనులన్ని రెండు నెలలో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమీషనర్ రాంబాబు, మదనపల్లె మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, టిడ్కో డిఇలు, కాంట్రాక్టర్‌లు, తదితరులు పాల్గొన్నారు.

**-మదనపల్లె పీలేరు జాతీయ రహదారి పరిహారం చెల్లించండి**

అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె నుంచి పీలేరు వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి ఎన్‌హెచ్ 71కు సంబందించిన నష్ట పరిహారం చెల్లించాలని కలెక్టర్ గిరీషా పిఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జాతీయ రహదారికి సంబందించి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్ 71 కింద మదనపల్లె నుంచి పీలేరు వరకు వాయిల్పాడు కలికిరి మదనపల్లె పీలేరు నాలుగు మండలాలలోని 17 గ్రామాలలో 456.88 ఎకరాలు సేకరించడం జరిగిందన్నారు. ఇందులో 1921 మంది పట్టాదారులకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉండగా 244.72 ఎకరాలకు సంబందించి 1022 మంది పట్టాదారులకు నష్టపరిహారం చెల్లించడం జరిగిందన్నారు. ఇంకనూ 212.16 ఎకరాలకు సంబందించి 919 మంది పట్టాదారులకు నష్టపరిహారం చెల్లించాల్సి ఉందన్నారు. వీరికి కూడా త్వరలో పరిహారం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, రాయచోటి మదనపల్లె ఆర్‌డివోలు రంగస్వామి, మురళి, తహాశీల్దార్‌లు, డిప్యూటి తహాశీల్దార్‌లు, విఆర్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు పటిష్టంగా అమలు చేయాలి

**ఆకాంక్ష జిల్లా సమీక్ష సమావేశంలో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారిత శాఖామంత్రి నారాయణస్వామి**

**ఆకాంక్ష జిల్లాల లక్ష్య సాధన అములులో వైఎస్ఆర్ జిల్లాను మొదటి స్థానంలోకి తీసుకురాగలిగా : కలెక్టర్**






**కడప, నవంబర్ 8 ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసి ఆకాంక్ష జిల్లాల లక్ష్య సాధనకు కృషి చేయాలని కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత శాఖ మంత్రి నారాయణ స్వామి అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో కలెక్టర్ వి.విజయ్ రామరాజు అధ్యక్షతన జరిగిన ఆకాంక్ష జిల్లా సమీక్ష సమావేశానికి.. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రి నారాయణ స్వామి ముఖ్య అతిథిగా హాజరు కాగా రాజ్యసభ సభ్యులు సి.ఎం. రమేష్ నాయుడు, లోక్ సభ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి, జిల్లా ఎస్పీ అన్బురాజన్, జేసీ సి.ఎం. సాయికాంత్ వర్మ, కడప నగర కమీషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ రాహుల్ మీనాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ఏ. నారాయణ స్వామి మాట్లాడుతూ గత రెండేళ్ల పాటు కోవిడ్ లాంటి ప్రపంచ విపత్తుతో పాటు వర్షాలు, వరదలు లాంటి ప్రకృతి విపత్తులను సైతం అధిగమించి వైఎస్ఆర్ జిల్లా ఆకాంక్ష జిల్లాల లక్ష్యాన్ని సాధించడం అభినందనీయం అన్నారు. మొత్తం మీద కేంద్ర ప్రభుత్వ ఆశయ సాధన దిశగా వైఎస్ఆర్ జిల్లాలో అభివృద్ధి సంతృప్తికరంగా సాగడం అభినందనీయం అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు జాతీయ స్థాయిలో మంచి ఆదరణ లభిస్తోందన్నారు. ముఖ్యంగా నాడు-నేడు కార్యక్రమాల్లో భాగంగా చేపడుతున్న పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి, ఉపాధి హామీ పథకం ద్వారా జరుగుతున్న వైద్యశాలల అభివృద్ధి, పేదలందరికీ ఇళ్లు, ఇతర సంక్షేమ పథకాలు ఆదర్శంగా నిలిచాయన్నారు. కాగా ఆకాంక్ష జిల్లాల అభివృద్ధి లక్ష్య సాధనలో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు భాగస్వామ్యం కావాలన్నారు. లక్ష్య సాధనలో భాగంగా జిల్లా కలెక్టర్ వారి ఆధ్వర్యంలో ప్రతీనెలా జిల్లాలో పురోగతిపై సమీక్షా సమావేశాలు నిర్వహించుకోవాలన్నారు. కలెక్టర్ వి.విజయరామరాజు మాట్లాడుతూ 2018లో "నీతీ ఆయోగ్" ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ఎంపిక చేసిన ఆకాంక్ష జిల్లాల్లో భాగంగా వైఎస్ఆర్ జిల్లాలో సామాజిక స్థాయిని ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తీసుకురావడంలో పురోగమనంలో ఉన్నామన్నారు. అన్ని ప్రాధాన్యతా రంగ అంశాల్లో కూడా సెప్టెంబరు 2022 నాటికి వైఎస్ఆర్ జిల్లా పురోగతిలో జాతీయ స్థాయిలో 72 పాయింట్లు సాధించి 1వ స్థానంలో కొనసాగుతోందన్నారు. జిల్లా అధికారులు, సిబ్బంది సమన్వయంతో వైఎస్ఆర్ జిల్లా నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. సంతృప్త స్థాయిలో లక్ష్యాలను సాధించినందులకు గాను కేంద్ర ప్రభుత్వం నుండి అవార్డు, ప్రోత్సాహకాలు కూడా పొందామన్నారు. ఇటీవలే జలశక్తి అభియాన్ నిర్వహణలో 2020కి గాను జాతీయ స్థాయిలో మన జిల్లాకు ద్వితీయ దక్కిందని, అంతేకాకుండా.. 2018లో జాతీయ మొదటి వాటర్ అవార్డుల్లో మొదటి స్థానం దక్కగా, 2019లో కూడా.. సౌత్ జోన్ విభాగంలో మొదటి స్థానం దక్కిందని గుర్తు చేశారు. అన్ని రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం జిల్లా స్థాయిలో సబ్ కమిటీల పర్యవేక్షణ సాగుతోందన్నారు. ఆకాంక్ష జిల్లా ఆశయ సాధన లక్ష్యాలను సంతృప్త స్థాయిలో.. సాధించేందుకు నిరంతరం జిల్లా యంత్రాంగం క్షేత్ర స్థాయిలో కృషి చేస్తోందన్నారు. అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలైన పీఎం కిసాన్ సమ్మాన్ నిధి, పిఎం స్వనిధి, ఆజాదీ కా అమృత్ మహోత్సవాల నిర్వహణ, పిఎం ముద్రా యోజన, అర్బన్, రూరల్ పరిధిలో పిఎం ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్/హర్ ఘర్ జల్ యోజన, ప్రధాన్ మంత్రి ఉజ్వల్ యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, పిఎం జన్ ఆరోగ్య యోజన, పోషన్ అభియాన్, వన్ నేషన్ - వన్ రేషన్, పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకాలతో పాటు.. ఏఎల్ఐఎంసిఓ - ఎం.ఎస్.జే.ఈ. కార్యక్రమాల ద్వారా దివ్యంగులకు పంపిణీ చేస్తున్న కృతిమ అవయవాలు, ఉపకరణాల వివరాలను జిల్లా కలెక్టర్ కేంద్రమంత్రికి వివరించారు. కార్యక్రమంలో ముందుగా.. ఆకాంక్ష జిల్లాల పరివర్తనలో భాగంగా.. 2018 మార్చి 31 బేస్ లైన్ ఆధారంగా.. జిల్లాలో జరిగిన ప్రగతిని లెక్కించడం జరిగిందని.. అందులో హెల్త్ అండ్ న్యూట్రిషన్, ఎడ్యుకేషన్, వ్యవసాయం -.అనుబంధ రంగాలు, ఆర్థిక రాబడులు - స్కిల్ డెవలప్ మెంట్, కనీస మౌలిక సదుపాయాల కల్పన.. మొదలైన రంగాల వారీగా జిల్లాలో సాధించిన ప్రగతి నివేదికలను.. సంబంధిత శాఖల జిల్లా అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందుతున్న పలువురు.. తమ మనోభావాలను కేంద్ర మంత్రి ముందు వ్యక్తపరిచారు. కార్యక్రమంలో చివరగా.. ఎన్.ఎస్.ఎఫ్.డి.సి. రుణ పథకం ద్వారా.. విభిన్న ప్రతిభావంతులకు మంజూరైన పలురకాల యూనిట్లకు సంబంధించిన రుణ మంజూరు పత్రాలను కేంద్ర మంత్రి లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ, వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, విద్యా శాఖల అధికారులు.. జయప్రకాష్, నాగేశ్వర రావు, డా. నాగరాజు, దేవరాజు, ప్రభాకర్ రెడ్డిలు, హౌసింగ్ పిడి కృష్ణయ్య, ఐసిడిఎస్ పీడి రాణి, డిపివో, జెడ్పి సీఈవోలు ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డిలు పెద్దిరాజు, డిసేబుల్ శాఖ ఎడి కృష్ణ కిషోర్, సంక్షేమ అనుబంధ శాఖల అధికారులు, బ్యాంకింగ్ తదితర అనుబంధ శాఖల అధికారులు హాజరయ్యారు.

# జేసీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈలపై ఆగ్రహం వ్యక్తం చేసిన కేంద్ర సహాయ మంత్రి నారాయణ స్వామి





**పెండ్లిమర్రి, నవంబరు 8, ప్రభాతవార్త:** మండల పరిధిలో కేంద్ర సహాయ మంత్రి నారాయణ స్వామి మంగళవారం పర్యటించారు. జల్‌జీవన్ పథకంలో భాగంగా ఇంటింటికి తాగునీటి కుళాయిలు వేయడం జరిగింది. కానీ తాగునీటి కుళాయిలు నాసిరకంగా వేయడంతో జేసీ సాయికాంత్ వర్మ, ఆర్‌డబ్ల్యూ ఎస్‌ఈ వీరన్నపై కేంద్ర సహాయ మంత్రి నారాయణ స్వామి ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే సమైక్య నగర్ దళితవాడలో గ్రామస్తులు వర్షాకాలంలో ఇబ్బందులు పడుతున్నామని వంకకు ప్రహరీ గోడ నిర్మించాలని వారు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన కేంద్ర సహాయ మంత్రి వారికి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. పగడాలపల్లెలో ప్రతి ఇంటింటికి తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. పెండ్లిమర్రి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డీఎంహెచ్‌వోను ఆదేశించారు. ఆసుపత్రికి సంబంధించిన అత్యవసర పరికరాలను కూడా అందుబాటులో ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో నాగరాజు, ఆర్ అండ్‌బీ ఎస్‌ఈ, జడ్పీసీఈవో సుధాకర్‌రెడ్డి, ఆర్డీవో ధర్మచంద్రారెడ్డి, తహసీల్దార్ ఉదయ్‌భాస్కర్‌రాజు, ఎంపీడీవో అల్తాఫ్ హుసేన్ తదితర మండల అధికారులు, చెర్లోపల్లె సర్పంచి గంగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పేద కుటుంబానికి జగనన్న సంక్షేమ ఫలాలు

**ఉపముఖ్యమంత్రి అంజాద్ బాష**



**కడప, నవంబర్ 8 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందిస్తున్నందుకు గడప గడపకు బ్రహ్మరథం పట్టిన నగర ప్రజలు, మనసున్న ముఖ్యమంత్రికి ఆశీర్వాదాలు అందించాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ అన్నారు. మంగళవారం నగరంలోని 36 వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ ఎస్.కె. సల్మాన్ బాషా, ఇంచార్జ్ ఎస్ కె రఫీ ఆధ్వర్యంలో అగాడి వీధి సచివాలయం-1 పరిధిలోని సాయిపేట, ఆల్ఫానగర్ లలోని పలు ప్రాంతాలలో "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి... స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి.. ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ధి సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు రెఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రితో పాటు నగర 36 వ డివిజన్ కార్పొరేటర్ షేక్ సల్మాన్ బాషా, ఇంచార్జ్ ఎస్. కె. రఫీ, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి,ఈఈ ఈ వేణుగోపాల్, వైకాపా నాయకులు నారపురెడ్డి సుబ్బారెడ్డి, రమణ, నాయకురాళ్లు, వివిధ కార్పొరేషన్‌ల ఛైర్మన్‌లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బ్లూ డార్ట్ కంటైనర్ లారీలో మొబైల్ ఫోన్లు దొంగలించిన ఇద్దరు అంతర్‌రాష్ట్ర దొంగలు అరెస్ట్

**-రూ.1.68కోట్లు విలువ చేసే ల్యాప్‌టాప్, మొబైల్‌ఫోన్లతో పాటు 2 కార్లు స్వాధీనం**

**- కేసు చేదనలో పోలీసుల కృషి అభినందనీయం - విలేకరుల సమావేశంలో ఎస్పీ అన్బురాజన్**






ల్యాప్‌టాప్‌లు, మొబైల్ ఫోన్లు పరిశీలిస్తున్న ఎస్పీ అన్బురాజన్, ఏఎస్పీ తదితరులు, వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ

**కడప క్రైం, నవంబరు 8, ప్రభాతవార్త:** బ్లూ డార్ట్ డెలివరీ కంపెనీకి చెందిన కంటైనర్ లారీ నుంచి భారీ మొత్తంలో మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లను చోరీ చేసిన ఇద్దరు అంతర్ రాష్ట్ర దొంగలను చిన్నచౌకు పోలీసులు అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి దొంగలించబడిన రూ. 1.68కోట్లు విలువ చేసే ల్యాప్‌టాప్, మొబైల్‌ఫోన్లతో పాటు 2 ఇన్నోవా కార్లు స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ అన్బురాజన్ తెలిపారు. పోలీసు పెన్నార్ కాన్ఫరెన్స్ హాలులో ఎస్పీ ఈ విషయాన్ని వెల్లడించారు. గత నెల 30వ తేదీ నగర శివార్లలోని చిన్నచౌకు బైపాస్‌లో హర్యానా రాష్ట్రానికి హెచ్38వై3224 అనే నెంబరు గల కంటైనర్ లారీ చోరీకి గురైనట్లు బ్లూ డార్ట్ కంపెనీకి చెందిన సెక్యూరిటీ ఎగ్జిక్యూటీవ్ యాదవకుంట శివప్రసాద్‌రెడ్డి చిన్నచౌకు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అదే రోజు చిన్నచౌకులో కేసు నమోదు చేయడం జరిగిందని, అయితే కేసు విచారణలో భాగంగా ప్రత్యేక బృందాలను అదనపు ఎస్పీ తుషార్ డూడి ఆధ్వర్యంలో కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి పర్యవేక్షణలో సైబర్ క్రైం టీంతో పాటు బృందాలను ఏర్పాటు చేశామన్నారు. విచారణలో భాగంగా ఎన్నో వాస్తవాలు తెలిశాయన్నారు. గత నెల 19వ తేదీ ఈ మొబైల్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, విలువైన వస్తువులతో కంటైనర్ 23వ తేదీ హర్యానా రాష్ట్రంలోని బిలాస్‌పూర్ నుంచి చెన్నైకి బయలుదేరిందన్నారు. అయితే ఈ వాహనం 30న కడప నగరం చిన్నచౌకు బైపాస్ చేరుకొని అక్కడి నుంచి చెన్నైకి వెళ్లలేదని కంపెనీ ప్రతినిధి శివప్రసాద్‌రెడ్డి ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. కంపెనీ వాహన డ్రైవర్ బెంగళూరుకు చెందిన సాల్మన్ మన్సూర్ అహ్మద్ మొహమ్మద్ రెహమాన్ షరీఫ్ అనే ఇద్దరితో సంబంధాలు కొనసాగించి వారి సలహా మేరకు ఈ వాహనంతో పాటు అందులోని వస్తువులను చోరీ చేయడం జరిగిందన్నారు. రాబడిన సమాచారం మేరకు మంగళవారం తెల్లవారుజామున కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి, చిన్నచౌకు సీఐ అశోక్‌రెడ్డి, వారి సిబ్బంది హెచ్26బీజే4348 ఇన్నోవా, హెచ్‌ఆర్29వై0267 అనే నంబరు గల ఆడీ కార్లలో ముద్దాయిలు వాహనంలోని వస్తువులను హైదరాబాదులో తీసుకెళ్తున్నట్లు గుర్తించి వారిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. వీరిలో ముగ్గురు పరారీలో ఉన్నారని వారిని కూడా త్వరలో పట్టుకుంటామని ఎస్పీ తెలిపారు. కీలక పాత్ర పోషించిన సిబ్బందికి ఎస్పీ రివార్డులు అందజేయడం జరిగిందన్నారు.

# పేలుడు పదార్థాలు పేలి ఒకరికి గాయాలు

**పేలుడు పదార్థాలపై అవగాహన కలిగి ఉండాలి**

**- ప్రయత్నిస్తే ప్రాణాలకే ప్రమాదం.. - సీఐ విశ్వనాథ్‌రెడ్డి**





పేలుళ్లకు విరిగి పడిన పెంకులు, పేలుడు జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సీఐ

**ఓబులవారిపల్లె, నవంబరు 8, ప్రభాతవార్త:** గ్రామాల్లోని ప్రజలు పేలుడు పదార్థాలపైప అవగాహన కలిగి ఉండాలని వాటిని నాటు బాంబులు, ఔట్లుగా తయారు చేసేందుకు ఎవరూ ప్రయత్నించరాదని అలా చేసిన వారిపైన చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటామని సీఐ విశ్వనాథరెడ్డి సూచించారు. సోమవారం రాళ్లచెరువుపల్లె పక్కన ఉన్న పంట పొలాల్లో కాపలా ఉన్న ఎస్టీలు శ్రీహరి పేలుడు పదార్థాలు(ఔట్లు) తయారు చేస్తుండగా ఒక్క సారిగా పేలి ప్రమాదానికి గురయ్యారు. వెంటనే గ్రామస్థులు పేలుళ్లను గుర్తించి సంఘటనా స్థలానికి చేరుకొని అక్కడ జరిగిన తీరును పోలీసులకుతెలపడంతో రైల్వేకోడూరు సీఐ, ఓబులవారిపల్లె పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదానికి గురైన వ్యక్తిని ప్రథమ చికిత్సకు ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుని భార్య సుబ్బమ్మకు తీవ్ర గాయాలై చికిత్స పొందుతున్నారన్నారు. ఇలాంటి వాటి పట్ల ప్రాణాలకు ముప్పని సీఐ పూచించారు. ఓబులవారిపల్లె, కోడూరు పోలీసులు, సర్పంచి పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ పేరుతో వేధింపులు తాళలేక బాలిక ఆత్మహత్య



**తంబళ్లపల్లె, నవంబరు 8, ప్రభాతవార్త:** తరచూ ప్రేమ పేరుతో వేధింపులు భరించలేక ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘన తంబళ్లపల్లె మండలంలో వెలుగు చూసింది. పోలీసుల విచారణ మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తంబళ్లపల్లె మండలం గోపిదిన్నె పంచాయతీ, కొత్తపల్లెకు చెందిన రమణారెడ్డి కుమార్తె అపర్ణ (19) మదనపల్లె పట్టణంలో ఓ ప్రైవేటు కాలేజీలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. ఈ క్రమంలో మదనపల్లెలో గోపిదిన్నె పంచాయతీకి చెందిన ఓ యవకుడు తరచూ అపర్ణను ప్రేమ పేరుతో వేధించేవాడని ఈ విషయమై మదనపల్లెలో సైతం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అప్పట్లో మదనపల్లెలోని ఆ బాలిక ఈ వేధింపులు తాళలేక ఆత్మహత్యకు పాల్పడి తిరుపతి ఆసుపత్రిలో చికిత్స పొంది ప్రాణాలతో తిరిగి వచ్చింది. అయితే ఆ యువకుడఉ ఈ ప్రేమ వేధింపులు కొనసాగించడంతో బాలిక తీవ్ర మనస్థాపానికి గురైంది. ఈ కోవలో గ్రామానికి వచ్చిన బాలిక మంగళవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చున్నీతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. బయట పనుల నుంచి వచ్చిన కుటుంబ సభ్యులు చూడగా అప్పటికే మృతి చెందింది. ఈ విషయమై బాలిక సోదరుడు అర్జున్‌రెడ్డి తంబళ్లపల్లె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఎస్సై శోభారాణి సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి బాలిక మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లెకు తరలించి విచారణ చేస్తున్నట్లు విలేకరులకు తెలిపారు.

# నకిలీ విత్తనాల వలన నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి


వార్త IIవ పేజీలో

## నకిలీ విత్తనాల వలన నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

– జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి దేవగుడి భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, నవంబరు 8, ప్రభాతవార్త:



నకిలీ విత్తనాల వలన నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని జమ్మలమడుగు తెదేపా ఇన్‌ఛార్జి దేవగుడి భూపేష్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ నియోజకవర్గంలోని పెద్దముడియం మండలం జె.కొట్టాలపల్లె, నెమల్లదిన్నె, గరువలూరు, ఎన్.కొట్టాల పల్లె గ్రామ రైతులు నకిలీ పత్తి విత్తనాల వలన సుమారు 50 మంది నష్టపోయారని ప్రభుత్వం వారిని ఆదుకోవాలన్నారు. ఆకు వెడల్పు రావడం లేదు, కాయ పెరగడం లేదు, బింగ వలన కాయ పగలడం లేదని నష్టపోయిన రైతులు వాపోతున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జంబాపురం రమణారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పొన్నతోట శ్రీనివాసులు, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు, మల్లికార్జున, వెంకటేశ్వరరెడ్డి, ఫక్రుద్దీన్, పుల్లయ్య, హర్షవర్ధన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రామసుబ్బారెడ్డి, శివ, అంజిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, జగన్ మోహన్‌రెడ్డి, బాషా, భరత్‌రెడ్డి, తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 2 రకాల ఎరువుల ధరలు తగ్గింపు

దువ్వూరు, నవంబరు 8, ప్రభాతవార్త:



కేంద్ర ప్రభుత్వం రబీ సీజన్‌కు గాను ఎక్కువ మొత్తంలో సబ్సిడీని కేటాయించడంతో 2 రకాలకు చెందిన రసాయనిక ఎరువుల ధరలు తగ్గినట్లు ఎరువుల కంపెనీ డీలర్లు తెలిపారు. నిన్నటి వరకు 28:28:0 రకం రూ.1700 విక్రయిస్తుండగా మంగళవారం రూ.1500లకు తగ్గింది. అలాగే 14:35:14 రకం రూ.1700 నుంచి రూ.1500 తగ్గినట్లు డీలర్లు తెలిపారు. ఈ రెండు రకాల ఎరువులపై బస్తాపై రూ.200 తగ్గినట్లు ఇది వెంటనే అమలులోకి వచ్చినట్లు తెలిపారు. ఎరువుల కంపెనీల మేరకు రూ.200 తగ్గించి 50 కేజీల బస్తా రూ.1500కే విక్రయిస్తున్నారు. రబీ సీజన్‌లో బస్తాకు రూ.200 తగ్గడంతో కొద్ది మేర రైతులకు ఊరట కలిగిస్తుందని చెప్పవచ్చు. పలురకాల ఎరువుల ధరలు తగ్గే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## 11న ఉపాధి హామీ సభ

దువ్వూరు, నవంబరు 8, ప్రభాతవార్త:

ఈ నెల 11న స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సంబంధించి బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఏపీవో రామ చంద్రారెడ్డి తెలిపారు. 1.4.2020 నుంచి 31.3.2022 వరకు మండలంలో జరిగిన 15, 16 విడతల్లో ఉపాధి హామీ పనులను సామాజిక తనిఖీ బృందం 10 రోజుల పాటు గ్రామాల్లో పర్య టించి ఉపాధి హామీ పనులను పరిశీ లించారని అనంతరం గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహిం చారన్నారు. వీటన్నింటిపైన సామాజిక తనిఖీ బృందం ఉపాధి హామీ పనుల్లో గల లోటు పాట్లను 11న జరిగే సభలో బహి రంగపరుస్తారన్నారు వచ్చే ఏడాది జరిగే పనుల ప్రణాళికను ఈ సభలో చర్చిస్తారన్నారు. 11న జరిగే సభకు సర్పం చులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతి నిధులు హాజరు కావాలని ఆయన కోరారు.

## విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని కేంద్ర మంత్రికి వినతి

కడప ఎడ్యుకేషన్, నవంబరు 8, ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని కడప నగరానికి విచ్చేసిన కేంద్ర మంత్రి నారా యణ స్వామిని కలిసి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కడప విభాగ్ కన్వీనర్ రాష్ట్ర కార్యసమితి సభ్యులు కోడూరు మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం విడుదల చేస్తున్న జేకేసీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం దారిమళ్లిస్తోం దన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గత 4 నెలల నుంచి పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ బిల్లులను వెంటనే చెల్లించే విదంగా చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తోందన్నారు. విశ్వ విద్యాలయాలలో ఖాళీగా ఉన్న 2500 పైగా అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. జీవో నెం.77 రద్దు చేసి ప్రైవేటు కళాశాలల్లో పీజీ చదివే విద్యార్థులకు విద్యా దీవెన, వసతి దీవెన వర్తింప జేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్య క్రమంలో ఏబీవీపీ నాయకులు రాజు, వంశీ, చింటు, సూర్య పాల్గొన్నారు.

## సాంకేతిక విద్యా విధానానికి ప్రాధాన్యం ఇవ్వాలి

కడప ఎడ్యుకేషన్, నవంబరు 8, ప్రభాతవార్త:



నేటితరం విద్యార్థులు సాంకేతిక విద్యా విధానానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, ఎంచుకున్న రంగంలో ప్రావీణ్యం చూపించాలని కేంద్ర మంత్రి నారాయణ స్వామి సూచిం చారు. మంగళవారం కడప నగరం లోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల చెమ్ముమియాపేటలో కేంద్ర మంత్రి జిల్లా పర్యటనలో భాగంగా పాఠశాలను తనిఖీ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న విద్యా విధానాలకు సంబంధించి స్టాల్ పర్యవేక్షించారు. ఎస్ఎస్‌సీ పరీక్ష ఫలితాలను గత 5 సంవత్సరాల నుంచి విద్యార్థుల ప్రతిభను అధికారులను పాఠశాల ప్రధానో పాధ్యాయుల ద్వారా తెలుసు కోవడం జరిగింది. ఇటీవల ఏర్పాటు చేసిన మ్యాజిక్ క్లాస్ తరగతి గదిని పర్య వేక్షించి ఉపాధ్యాయ విద్యార్థులు ప్రదర్శనలు, నేర్చుకుంటున్న అంశాలను పర్యవేక్షించారు. అధికారులను ఉద్దేశించి మాట్లా డుతూ కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను లబ్ధిదారులకు నేరుగా అర్థమయ్యేలా వివరించాలన్నారు. కార్యక్రమంలో డిఇఒ చెప్పలి దేవరాజు, సమగ్ర శిక్ష జిల్లా పథక అధికారి అంబవరం ప్రభాకర్‌రెడ్డి, కడప మండల విద్యాశాఖాధికారి పాలెం నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేరీ, పీడీ విజయలక్ష్మి, సీఆర్‌పీ ఎల్‌యూ నాగమణి కుమారి, కృష్ణ, రాజు పాల్గొన్నారు.

## ఆర్ఐ సిద్దేశ్వరయ్యను కలెక్టర్ ఆఫీస్‌కు సరెండర్ చేయాలి

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 8ప్రభాతవార్త:



బద్వేల్ రెవెన్యూ డివిజనల్ ఆఫీసు పనిచేస్తున్న ఆర్ఐ సిద్దేశ్వరయ్యను వెంటనే కలెక్టర్ ఆఫీస్‌కు డిఆర్వో సరెండర్ చేయాలని మానవ హక్కుల పరిరక్షణ జాతీయ ప్రధాన కార్యదర్శి ముత్యాల ప్రసాద్‌రావు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ పోరుమామిళ్ళ మండలంలో పనిచేసిన కాలంలో భారీగా అవినీతికి పాల్పడి అనేక మందిని అనేక రకాలుగా చాలా ఇబ్బందులకు గురి చేసి భారీగా సొమ్ము చేసుకొని గ్రామంలో అక్రమంగా 50 లక్షలు పెట్టి ఇల్లు కట్టుకొని, కొన్ని వందల మందిని అనేక రకాలుగా, మానసికంగా ఇబ్బందులకు గురి చేశారన్నారు. పేదలకు అన్యాయం జరుగుతుండడం చాలా బాధాకరమని ఆర్డీవో వెంటనే ఆర్ఐ సిద్దేశ్వరయ్యను కలెక్టర్ ఆఫీస్‌కు సరెండర్ చేయాలని, లేకుంటే పేదలు నష్టపోతారని తెలిపారు.

## కృష్ణ శారద కళాశాలలో బ్లడ్ గ్రూపింగ్ క్యాంప్

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 8ప్రభాతవార్త:



రైట్ హ్యాండ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో కృష్ణ శారద డిగ్రీ కళాశాలలో మంగళవారం బ్లడ్ గ్రూప్ టెస్టింగ్ క్యాంప్ ని ఏర్పాటు చేశారు. దాదాపు 150 మంది విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ పరీక్షలు చేయించారు. రైట్ హ్యాండ్ ఆర్గనైజేషన్ పోరుమామిళ్ళ పరిసర ప్రాంతాలలోని నాలుగు మండలాల పరిధితో అత్యవసరంగా బ్లడ్ ఎవరికి అవసరం వచ్చినా, స్పందించి హాస్పిటల్‌లోని పేషంట్లకి సరైన సమయానికి అందించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ పోతిరెడ్డి నాగార్జునరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని బ్లడ్ గ్రూప్ టెస్ట్ చేయించుకుని మాట్లాడుతూ అవసరమైనప్పుడు రక్తదానం చేస్తే ప్రాణదానం చేసినట్టే అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి. జయప్రద, కళాశాల లెక్చరర్లు, ఆర్గనైజేషన్ సభ్యులు అఖిల్, మణికంఠ, ల్యాబ్ టెక్నిషియన్ సుందరయ్య, మహేష్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయం పేరిట వసూళ్లు అరికట్టాలి

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 8ప్రభాతవార్త:



బి.కోడూరు మండలం తహశీల్దార్ కార్యాలయం మరమ్మత్తుల కోసం డిప్యూటి తహశీల్దార్ వసూళ్ల పర్వంపై అధికా రులు వెంటనే చర్యలు తీసు కోవాలని, పూర్తిస్థాయిలో నిధులను ప్రభుత్వమే మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి డాక్టర్ అన్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ బి.కోడూరు మండలం తహశీల్దార్ కార్యాలయం మరమ్మత్తుల కోసం ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేసింది కానీ కార్యాలయానికి అక్కడ ఉన్న సిబ్బంది దాదాపు 50 లక్షల రూపాయలు వెచ్చించి మరమ్మత్తులు చేయించడం కొన్ని అనుమానాలకు తావిస్తోందన్నారు. చందాలు వసూలు చేసినట్లయితే ఆ డబ్బులను వెంటనే ప్రజలకు తిరిగి వెనక్కి ఇచ్చేచేయాలని ఆయన అనా న్నరు. మరమ్మత్తులకు అయ్యే పూర్తి నిధులను ప్రభుత్వమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.

## ఇంటి వద్దకే వైద్యం సద్వినియోగం చేసుకోవాలి

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 8ప్రభాతవార్త:




ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా పోరుమామిళ్ళ సచివాలయం-1లో హెల్త్ వెల్నెస్ సెంటర్‌లో మంగళవారం నాగలక్ష్మి, డాక్టర్ మహమ్మద్ రఫీల ఆధ్వర్యంలో వైద్య సేవలు అందించడం జరిగింది. కార్యక్రమంలో షుగర్, బిపి, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, టిబి, డెంగ్యూ, మలేరియా, పెరాలసిస్, గుండెకు సంబంధించిన పరీక్షలు చేయడం జరిగింది. కార్యక్రమంలో 62 మందికి వైద్యం అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల మీ గ్రామంలో ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా రెండుసార్లు 104 వాహనం అందుబాటులో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో అబ్జర్వర్ స్వామి రంగయ్య, ఏఎన్ఎం చామంతి, శ్రీనాథ్, చెన్నయ్య, ఆశావర్కర్లు, ఆదిలక్ష్మి, వెంకటలక్ష్మమ్మ, రమాదేవి, సత్యనారాయణమ్మ పాల్గొన్నారు.

## పిడుగులు పడే సమయంలో జాగ్రత్తలు

వేంపల్లె, నవంబరు 08, ప్రభాతవార్త :



వేంపల్లె మండలంలోని వివేకానంద డిగ్రీ కాలేజిలో హెల్త్ ఎడ్యుకేటర్ షఫివున్నీసా బేగం అనీమియా అనే వ్యాధి లక్షణాలు, నివారణ చర్యల గురించి, పిడుగుపడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే వాటి గురించి మంగళవారం విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిడుగు పడే సమయంలో టీవీ చూడకూడదని, స్విచ్‌బోర్డు నుండి ప్లగ్‌ను తీసివేయాలని తెలిపారు. అలాగే ఎట్టి పరిస్థితుల్లోను చెట్ల కింద నిలబడకూడదని చెప్పారు. చెట్లను, కరెంటు స్తంభాలు పిడుగులను సులభంగా ఆకర్షిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ నాగేంద్ర, ఎన్‌సీసీ పీవో ఓబుళరెడ్డి పాల్గొన్నారు.

## పెద్ద చెరువు కట్టమీద పిచ్చి మొక్కలు తొలగింపు



గాలివీడు.నవంబర్ 08 ప్రభాతవార్త

గాలివీడు పెద్ద చెరువు కట్టమీద రోడ్డుకిరువైపులా పిచ్చి మొక్కలు పొదలు గుబురుగా ఏర్పడి రోడ్డును కమ్మేశాయి. దీంతో రహదారిపై ఎదురుగా వచ్చే వాహ నాలు కానరాక ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయి. కనీసం అధికారులు అటువైపు కన్నెత్తి చూడటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆ మార్గంలోనే ఆంజనేయ స్వామి ఆలయంలో అయ్యప్ప స్వామి మందిరాన్ని ఏర్పాటు చేయడంతో నిత్యం అయ్యప్ప భక్తులతో రద్దీగా మారింది. చెరువు కట్టపై విషపురుగులకు స్థావరంగా మారడంతో అటు పాదా చారులకు ఇటు అయ్యప్ప భక్తులకు తీవ్ర ఇబ్బందిగా మారింది. స్థానికులు, అయ్యప్ప భక్తులు కలసి జేసీబి సహాయంతో రోడ్డుకిరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు.

## దళిత కుటుంబానికి అన్యాయం చేస్తున్న వారిపై చర్యలు కోవాలి

చిన్నమండెం.నవంబర్ 08 ప్రభాతవార్త



మండలంలోని కేశాపురం ఎస్సీ మాదిగపల్లెకు చెందిన ధర్మవరపు పెద్ద గంగయ్య చేసుకుంటున్న ప్రభుత్వ భూమిని దళిత హక్కుల పోరాట సమితి నాయకత్వం సందర్శించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మండెం సుధీర్ కుమార్ మాట్లాడుతూ ధర్మవరపు పెద్ద గంగయ్య గత 30 సంవత్సరాలుగా కేశాపురం గ్రామ పరిధిలో రెండన్నర ఎకరాల ప్రభుత్వ భూమిని తయారు చేసుకుని, సాగులోకి తెచ్చుకుని, వర్షాధార పంటలు పెట్టుకుంటున్నా దని తెలిపారు. సర్వే చేసిన రెవెన్యూ అధికారులు పెద్ద గంగయ్యకు హద్దులు చూపించారు తప్ప సర్వే నంబర్ తెలపడం కాని, స్కెచ్ ఇవ్వడం కాని చేయ లేదని అన్నారు. అధికార పార్టీకి సంబందించిన ఒక నాయకుడు, మండల రెవెన్యూ అధికారులు కుమ్మక్కై, పెద్ద గంగయ్య తయారు చేసుకున్న భూమిలో పెద్ద గంగయ్యకు తెలియకుండానే చెట్లను నాటించడం వేశారని అన్నారు. కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ మండల అద్యక్ష, కార్యదర్శులు పండరయ్య, రెడ్డి సుధాకర్‌లతో పాటు గ్రామ దళితులు పాల్గొన్నారు.

## మల్లయ్యకొండ ఆలయం మూత

తంబళ్లపల్లె, నవంబరు 8, ప్రభాతవార్త:



చంద్రగ్రహణం సందర్భంగా తంబళ్లపల్లెకు సమీపంలోని మల్లయ్యకొండ శివాలయం మంగళవారం మూత వేశారు. ఉదయం మల్లయ్య కొండ ఛైర్మన్ కె.ఆర్.మల్‌రెడ్డి, దేవాదాయశాఖ ఈవో మునిరాజు, కొండకిట్ట దేవాలయ కమిటీ సభ్యుల సమక్షంలో ఆలయ ప్రధాన అర్చకుడు ఈశ్వరప్ప, మసివేశారు. విషయం తెలియని వందలాది మంది భక్తులు ఆలయం మూసి వేయడంతో స్వామిని దర్శించుకోవడానికి సాయంత్రం వరకు వేచి చూడక తప్పలేదు. సాయంత్రం 8 గంటలకు సంప్రోక్షణ అనంతరం ఆలయం తలుపులు తెరచి పూజలు నిర్వహిస్తామని అర్చకులు తెలిపారు. కోసువారిపల్లె టీటీడీ శ్రీ ప్రసన్న వెంకటేశ్వర ఆలయం, కుక్కరాజుపల్లి, లక్ష్మీనరసింహస్వామి ఆలయం, గోపీదిన్నె, కొత్తపల్లె ఆంజనేయస్వామి ఆలయాలు, తంబళ్లపల్లెలోని శేష సాయి, రామాలయం శివాలయంతో పాటు పలు ఆలయాలు మూతపడ్డాయి.

## ఎస్సీ హోదా కల్పించాలి



కడప, నవంబర్ 8 ప్రభాతవార్త :

దళిత, ముస్లిం కులాలకు, క్రిస్టియన్లకు ఎస్సీ హోదా కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సుంకేసుల ఖాదర్ బాషా కోరారు. ఈ సమావేశం నగరంలోని ఓల్డ్ రిమ్స్ ఆవరణంలోని బిసి కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరగిందన్నారు. ఈ సమావేశానికి సుంకేసుల ఖాదర్ బాషా అధ్యక్షత వహించగా కేంద్రం నుండి ప్రధాన కార్యదర్శి అరిఫ్ అహమద్ గారు, జాతీయ అధ్యక్షులు షేక్ సత్తార్ సాహెబ్ గారుపాల్గొని ప్రెసిడెన్సిల్ ఆర్డర్ 1950 ఆగస్ట్ 10 న పేరా 3 ద్వారా తొలగొంచిన మైనారిటీ %హూ% హోదాను 1956లో సిక్కులు, 1990 లో బౌద్ధు లకు తిరిగి కల్పించిన విధంగా "దళిత ముస్లిం కులాలకు,మరియు క్రిస్టియన్‌లకు (ఎస్సీ) హోదకల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 06.10.2022న కేంద్ర ప్రభుత్వం దళిత ముస్లిం,మరియు క్రిస్టియన్ కులాలకు దళిత హోదా కల్పనకు జస్టిస్ బాలకృష్ణన్ ఇద్దరు కమిటీ సభ్యులుగా నియమించి నందుకు భారతీయ జనతా పార్టీకి కృతజ్ఞతలు తెలుపుతూ, వీలైనంత త్వరగా న్యాయం చేయాలని, ముస్లిం ఉపకులాలు 90 ఉన్నాయి విరియొక్క స్థితి గతులను తెలుపుతూ కమీషన్ కు వినతులు పంపాలని తెలిపారు. సమాజంలో దూదేకుల, కటిక, ఫకీరు, ఎలుగుబంటి, పములాడించు, పీడిమాను సాయిబు మొదలగు కులాలకు దళిత హోదా కల్పించాలని,కేంద్రం మొత్తం కులాల వారిగా జనగన చేపట్టి రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, కటిక సంఘంనాయకులు 28 డివిజన్ కార్పొరేటర్ అరిపుల్లా, అధ్యక్షుడు షఫీఉల్లా, మన్సూర్ అగ్బర్ కె.పి. హుస్సేన్. విశ్రాంతి ఎమ్డీలు మొహమ్మద్ హుస్సేన్, ప్రసాద్, నజీర్, ఎండిసి నాయకులు సుంకేసుల బాదుల్లా అంజి, జిల్లా అధ్యక్షులు బిసి జిల్లా అధ్యక్షుల. లింగమూర్తి, విశ్రాంతి ఎ.ఎస్.ఐ. మస్తాన్, దస్తగిరి, ఫక్రుద్దీన్,సిద్దయ్య, అజమతుల్లా, హుస్సేన్, చంరాయుడు, ప్రసంగించారు.

## మంచి మాటలే రోగికి సరైన చికిత్స : డిసిహెచ్ఓ

తంబళ్లపల్లె, నవంబరు 8, ప్రభాతవార్త:



ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు మంచి మాటలతో చికిత్స చేస్తే వారి సంతృప్తి చెంది సగం రోగం నయ మవుతుందని అన్నమయ్య జిల్లా డీసీ హెచ్ఓ చంద్రశేఖర్ డాక్టర్లకు సూచించారు. మంగళవారం ఆయన తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆసుపత్రిలని వైద్యుల పర్యవేక్షణ, ఉద్యోగుల పనితీరును, ఆసుపత్రి సౌకర్యాలపై ఆసుపత్రి మొత్తం కలియతిరిగి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆపరేషన్ థియేటర్, బాలింతల వార్డు, ఎక్స్‌రే యూనిట్, రక్తపరీక్షల గది పరిశీలించారు. రోగులతో వైద్య సిబ్బంది చేస్తున్న చికిత్సలపై ఆరా తీశారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ పావని, డాక్టర్లతో సమీక్ష జరిపి పలు సూచనలు సలహాలు చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే డెలివరీలు జరిగేలా చూసి వారి ఆరోగ్య సంరక్షణ బాధ్యతపై దృష్టి సారించాలన్నారు. తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్‌రెడ్డి కృషితో ప్రభుత్వా సుపత్రిలో మహిళల సంరక్షణ కోసం ప్రత్యేక అదనపు వార్డులు మంజూరు కావడం హర్షనీయమని ఇందుకు తగ్గట్టు మన వైద్య సిబ్బంది సైతం సేవలు చేసి ఎమ్మెల్యే కృషికి సహకరించాలన్నారు. ఆసుపత్రిలో జరుగు తున్న అభివృద్ధి పనులు పూర్తయితే మహిళలతో పాటు ఇతర వైద్య చికిత్సలు ఆధునిక టెక్నా లజీతో అభివృద్ధి జరడం ఖాయమన్నారు. ఆయన వెంట మెడికల్ ఆఫీసర్ పావ ని, డాక్టర్లు ఆశాలత, వెంకట నారాయణ, షబానా, ఫాతిమా, బాబా పకృద్దీన్, హెడ్ నర్స్ గ్లోరీ, ఐసీటీసీ చంద్రశేఖర్, బాలాజీ పాల్గొన్నారు.

## రైతులకు విత్తన శుద్ధి మందు పంపిణీ

రామాపురం.నవంబర్ 08 ప్రభాతవార్త




ప్రస్తుతం రబీ సీజన్‌కు గాను ప్రకృతి వ్యవసాయ రైతులకు కావలసిన విత్తన శుద్ధి మందును ప్రకృతి వ్యవసాయ రైతు లకు అందజేసినట్లు మండల ప్రకృతి వ్యవ సాయ వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రస్తు తం రబీ సీజన్‌కు సంబందించి 8 మంది రైతులను ప్రకృతి వ్యవసాయ రైతులు గా ఎంపిక చేసి వారికి పంట సాగు కు అవసరమయిన విత్తన శుద్ధి మందును డాక్టర్ శిల్పకళా (సస్యరక్షణ) శాస్త్రవేత్త డా.కె.సాయిమహేశ్వరి శాస్త్రవేత్త వైఎస్సార్ కడప జిల్లా ఊటుకూరు వ్యవసాయ పరిశోధన విభాగం వారి మీదుగా నల్లగుట్ట పల్లె ఆర్‌బికెలో రైతులకు సరఫరా చేయడం జరిగింది. ప్రకృతి వ్యవసాయం రైతులకు కావలసిన లింగాకర్షణ బుట్టలు పశుపుచ్చ పళ్లేలు అందించడం జరుగు తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆర్‌బికే సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్లు సీజ్




కేవి.పల్లె నవంబరు 8 ప్రభాతవార్తః

మండలంలోని జిల్లేళ్లమంద పంచా యతీ పింఛా ప్రాజెక్టు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లును సీజ్‌చేసినట్లు ఎస్సై లోకేష్ తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా అకక్రమంగా రవాణాచేసిన ట్రాక్టర్లును సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

## లైన్ ట్రిప్పింగ్ కాకుండా చర్యలు తీసుకోవాలి

ఎగ్జిగ్యూటివ్ ఇంజినీర్ సురేష్‌కుమార్

పీలేరు, నవంబరు 8 ప్రబాతవార్తః

మండలంలోని పీలేరు ట్రాన్సుకో కార్యాలయంలో పీలేరు డివిజన్ లో పని చేయు విద్యుత్ డీఈఈలు,ఏఈలు, ఫోర్‌మెన్సుకు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఏపీ ఎస్పీడీసీఎల్ ఎగ్జిగ్యూటివ్ ఇంజినీరు సురేష్‌కుమార్ మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల నివారణ గురించి లైన్ ట్రిప్పింగ్ కాకుండా తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు. కార్యకక్రమంలో విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి నారాయణస్వామికి రాజంపేటలో ఘన స్వాగతం

రాజంపేట సమస్యలను కేంద్రమంత్రికి వివరించిన బిజెపి నేతలు



రాజంపేటలో కేంద్రమంత్రి ఎ.నారాయణస్వామికి స్వాగతం పలుకుతున్న బిజెపి నేతలు సాయిలోకేష్, రమేష్‌నాయుడు తదితరులు

రాజంపేట అర్బన్, నవంబరు 8 ప్రభాతవార్త

కేంద్ర సామాజిక న్యాయం సాధికారక సహాయ మంత్రి ఎ.నారాయణస్వామి మంగళవారం రాజంపేటకు వచ్చారు. కేంద్ర మంత్రికి బిజెపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి సాయిలోకేష్, బిజెపి అసెంబ్లి ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు, తహశిల్దారు ఎంవి సుబ్రమణ్యంరెడ్డి, ఒబిసి మోర్చ రాష్ట్ర కార్యదర్శి పట్టుపోగుల ఆదినారాయణ, మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్ యక్షుడు షబ్బీర్‌అహ్మద్, రాజంపేట డిఎస్‌పి శివభాస్కర్‌రెడ్డి తదితరులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు సాయిలోకేష్, రమేష్‌నాయుడులు కేంద్రమంత్రికి జ్ఞాపికను అందజేశారు.

## 10న మండల సర్వసభ్య సమావేశం

మదనపల్లె, నవంబర్ 8 ప్రభాతవార్త :

మదనపల్లె ఎంపిడిఓ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిపి వెలుగు రెడ్డెమ్మ తెలిపారు. ఈ సమావేశం ఈనెల 10న గురువారం మద్యాహ్నం 2గంటలకు ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించబడు తుందని తదెలిపారు. సమావేశంకు ఎంపిటిసిలు, కోఆప్షన్‌మెంబర్లు, సర్పంచ్‌లు, మండలస్థాయి అధికారులు ఆయా శాఖలకు సంబంధించిన వివరాలతో సమావేశంకు హాజరు కావాలని తెలిపారు.

## మదనపల్లె డిఎస్‌పి బదిలీ

మదనపల్లెక్రైం, నవంబర్ 8 ప్రభాతవార్త:

మదనపల్లె డిఎస్‌పి రవిమనోహరాచారి పశ్చిమ గోదావరి జిల్లాలోని నరసాపురానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు సోమవారం రానరతి డిఐజి కార్యాలయం నుండి బదిలీ ఉత్తర్వులు ఎస్‌పి కార్యాలయానికి అందాయి. మదనపల్లె డిఎస్‌పిగా రవిమనోహరాచారి దాదాపు మూడున్నరేళ్ళ పాటు పనిచేయడం విశేషం. ఆయన స్థానంలోకి కొత్త డిఎస్‌పి నియామకం ఇంకా జరగలేదు.

## ప్రమాదవశాత్తు యువతి మృతి

కురబలకోట, నవంబర్ 8 ప్రభాతవార్త:



ప్రమాదవశాత్తు యువతి మృతి చెందిన సంఘటన కురబలకోట మండలంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామస్థులు కథనం మేరకు కురబల కోట గ్రామం కామూరివారిపల్లెకు చెందిన తరుణ్ మట్లి వారిపల్లెకు చెందిన ఆశలతాను ప్రేమవివాహం చేసుకొన్నాడు. ఇద్దరూ అంగళ్ళు లోని ఓ ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్ చదువుతున్నారు. కామూరి వారిపల్లెకు సమీపంలో వేరుశెనగ కాయలు ఒబ్బిడి కూలిపని కోసం వెళ్లిన ఆశాలత(22) అక్కడ ఒబ్బిడి యంత్రంలో చున్నీ చుట్టుకొని మృతి చెంది నట్లు గ్రామస్థులు చెబుతున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మార్చురికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్



బి.కొత్తకోట, నవంబర్ 8 ప్రభాతవార్త :

రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఏర్పాటు చేయనున్న పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ ధనంజయులు పరిశీలిం చారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి స్థానిక జిల్లాపరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఆయనతో పాటు ఎంపీడీవో శంకరయ్య, ఎంఈవో రెడ్డి శేఖర్, సర్వేయర్ శ్రీవాణి, ఆర్ఐ బాలాజీ ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఓట్ల నమోదుపై ఇంత నిర్లక్ష్యమా..!



తంబళ్లపల్లె, నవంబరు 8, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో ఎమ్మెల్సీ పట్టభద్రుల ఓటర్ల నమోదుపై అధికారుల నిర్లక్ష్యంపై తహసీల్దారు కళావతి తీవ్ర ఆగ్ర హం వ్యక్తం చేశారు. మంగళవారం జరి గిన సమీక్షలో ఆమె మాట్లాడుతూ ఎమ్మె ల్సీ ఎన్నికల ఓటర్ల గుర్తింపు నమోదుపై అభ్యర్థుల ఎంపికలో చాలా మంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏంటని ప్రశ్నించారు. మారుమూల గ్రామాల్లోని పట్టభద్రుల గుర్తింపులో అల సత్వం, సర్టిఫికెట్ల పరిశీలన జాప్యంపై నిలదీశారు. సర్టిఫికెట్లును అప్‌లోడ్ చేసేంత వరకు ఇంటికి కూడా వెళ్లవద్దని హెచ్చరించారు. ఈ సమస్యలు డిసిగ్నేషన్ అధికారి ఎంపడీవో ఆనంద్‌కుమార్, ఆర్ఐ రవి నాయక్, వీఆర్వోలు సచి వాలయ సిబ్బంది, బీఎల్‌ఓలు, వీఆర్వోలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


**KADAPA MUNICIPAL CORPORATION**

**AP 'e' Procurement Tender Notice**

**Tender Notice No's:4667, 4668&4690/GF/ATO/MCK, dated: 08-11-2022**

| S.No. | Name of the works | General Fund | Est Value |
|---|---|---|---|
| 01 | Supply & Delivery of Bleaching Powder, Lime Powder and Broomsticks, Coconut Oil & tubs for Sanitation workers | 03 | 27.00 Lakhs |

2. Bid Document Download Start Date : 09-11-2022 @ 03.00 P.M
3. Bid Document Download End Date : 16-11-2022 @ 03.00 P.M
4. Price Bid Opening Date : 16-11-2022 @ 03.30 P.M

Further details can be seen at 'e' procurement market place in www.eprocurement.gov.in officer inviting bid Commissioner, Municipal Corporation of Kadapa, A.P. Phone. No. 08562-242293.

Commissioner
Municipal Corporation, Kadapa

## వెలుగు దివ్యాంగులు, వృద్ధులు ఎగ్జిబిషన్ సందర్శన

మదనపల్లె, నవంబర్ 8 ప్రభాతవార్త:




మదనపల్లెలోని బిటి కళాశాల గ్రౌండులో ఏర్పాటు చేసిన డిస్నిల్యాండ్ ఎగ్జిబీషన్‌ను వెలుగుస్కూల్ దివ్యాంగులు, వృద్ధులు సందర్శించి సంతోషం వ్యక్తం చేశారు. వీరు సందర్శించడానికి ఎమ్మెల్యే నవాజ్‌బాషా, మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి, మున్సిపల్ కమీషనర్, ఎగ్జిబీషన్ యాజమాన్యం సహకరించడంతో అక్కడ ఏర్పాటు చేసిన రోబోటిక్ జంతువులు, ట్రైన్‌ఎక్కి, కొలంబస్, డ్రాగన్ రైడ్, బైక్‌రైడింగ్, రోలర్‌కోస్టర్, హెలి కాప్టర్ రైడ్‌లో ఉచితంగా తిరగడానికి యాజమాన్యం అనుమతించడంతో పిల్లలు, వృద్ధులు సంతోషపడ్డారు. సందర్శించిన వారిలో వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి, వెలుగు కన్వీనర్ ఆర్.భాగ్యలక్ష్మి, పిల్లలు, వృద్ధులు ఉన్నారు.

## బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో జ్ఞానాంభిక డిగ్రీ కళాశాల ప్రతిభ

మదనపల్లెక్రైం, నవంబర్ 8 ప్రభాతవార్త:



యూనివర్సిటి పరిధిలో ఈనెల 6, 7వ తేదీల్లో నిర్వహించిన బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో మదనపల్లెకు చెందిన శ్రీజ్ఞానాంభిక డిగ్రీ కళాశాలలోని విద్యా ర్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ గురుప్రసాద్ మాట్లాడుతూ బాలికల బ్యాడ్మింటన్ జట్టు ఎస్‌వి యూనివర్సిటి ప్రాతినిత్యం వహిస్తూ వచ్చేనెల జాతీయ స్థాయిలో జరిగే యూనివర్సిటి పోటీల్లో పాల్గొంటారన్నారు. అనంతరం బాలికల జట్టులోని విద్యార్థులను మెడల్స్ వేసి అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సి పాల్ సురభి రమాదేవి, పీడి శరత్‌కుమార్ నాయక్‌లు పాల్గొన్నారు.

## నాసాలో శ్రీ చైతన్య టెక్నోస్కూల్ విద్యార్థుల ప్రతిభ

### డిఎస్‌పిచే 34మందికి సర్టిఫికెట్లు పంపిణీ

మదనపల్లెక్రైం, నవంబర్ 8 ప్రభాతవార్త :



పట్టణంలోని మల్లికార్జున సర్కిల్ వద్ద శ్రీ చైతన్య టెక్నోస్కూల్ విద్యార్థులు నాసా కాంపిటీషన్ పరీక్షల్లో ప్రతిభ కన పరిచారు. మంగళవారం ప్రతిభ కన పరచిన 34మంది విద్యార్థులకు మదన పల్లె ఇన్‌చార్జ్ డిఎస్‌పి రవికుమార్, ప్రిన్సిపాల్ తాజ్‌హుస్సేన్‌లు పంపిణీ చేశారు. ఈ విద్యార్థులకు రెండో పర్యాయం కాంపిటీషన్ పరీక్షల్లో ప్రతిభ చూపిన వారికి అమెరికాలోని అంతరిక్ష పరిశోధనల్లోకి (నాసా)కు పంపనున్నట్లు ప్రిన్సిపాల్ తెలి పారు. కార్యక్రమంలో ఏజిఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం

కలికిరి, నవంబర్ 8 ప్రభాతవార్త :

కలికిరి పంచాయితీలో బుధవారం పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ గంగయ్య తెలిపారు. కలికిరి పంచాయితీలో కదిరాయ కుంట, నాయునివారిపల్లె, చక్కెరవాండ్లపల్లె, రాజువాండ్లపల్లె, పత్తెపురం, వేగం వారిపల్లె, తోపుకాడ హరిజనవాడ, ఎర్రపల్లి గ్రామాల్లో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు హాజరు కావాలని ఎంపిడిఓ కోరారు.

## కృత్యాధర పద్ధతిలో బోధించాలి

కురబలకోట, నవంబర్ 8 ప్రభాతవార్త :



కృత్యాధార పద్ధతిలో ఉపా ధ్యాయులు బోధించాలని డివైఈఓ క్రిష్ణప్ప చెప్పారు. మంగళవారం అంగళ్ళులోని జడ్పిహైస్కూల్‌లో ఎంపిపి దస్తగిరితో కలసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3,4,5 తరగతుల విద్యార్థుల స్థాయిని బట్టి కృత్యాధార పద్ధతిలో భోదించి టిఏఆర్‌ఎల్ కార్యక్రమాన్ని అమల పరచాలని అన్నారు. ఉపాధ్యాయులందరూ ప్రణాళికలతో విద్యార్థులకు టిఎల్‌ఎంతో సక్రమంగా బోధన చేయాలన్నారు. అనంతరం ఈ పాఠశాల పరిశరాలను పరిశీలించారు. టాయిలెట్స్ విద్యార్థుల విద్యాసామాగ్రిని ఆర్‌ఓ సిస్టమ్ పరిశీలించారు. మద్యాహ్న భోజన నిర్వహణ తీరును పరిశీలించారు. అంగళ్ళు హైస్కూల్‌లో అంగన్ వాడీ సెంటర్ల భవనం కోసం స్థలసమస్యను ఎంపిపి, తహశీల్దార్ భీమేశ్వర్‌రావు, ఎంపిడిఓ దిలిప్‌కుమార్‌లు పరిష్కరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నాగలక్ష్మి, వాసుదేవరెడ్డిలు పాల్గొన్నారు.

## ఇండోనేషియా ఎడ్యుకేషన్ సమ్మిట్‌కు మిట్స్ అధ్యాపకులు

కురబలకోట, నవంబర్ 8 ప్రభాతవార్త:



ఇండోనేషియా హైయ్యర్ ఎడ్యుకేషన్ సమ్మిట్‌కు మిట్స్ అధ్యాపకులు పాల్గొం టున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. కళాశాలకు చెందిన ఎంబిఏ ప్రొఫెసర్ డాక్టర్ ప్రదీప్ కుమార్ ఇండోనేషియాలో జరుగుతున్న క్యూఎస్ హైయ్యర్ ఎడ్యుకేషన్ సమ్మిట్ ఆసియా పసిపిక్ 2022లో పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ఇండోనేషియా లోని ఇంటర్‌కాంటినెంటల్, జకర్తా, పొండేహాఇండాహాలో ఈనెల 8నుంచి 10వరకు జరిగే ఈ హైయ్యర్ ఎడ్యుకేషన్ లో వారు పాల్గొంటారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఉన్నత విద్యలో కొత్త అవకాశాలు ప్రస్తుత సవాల్స్‌ను పరిష్కరించ డమే అంశంపై అంతర్జాతీయ స్థాయిలోజరిగే ఈ సమ్మిట్‌లో వారు పాల్గొని ఉన్నత విద్యలో భవిష్యత్తు ప్రణాళికలు వివరిస్తారని ఆయన తెలిపారు.

## రూల్స్ పాటించకపోతే చర్యలు తప్పవు : ఎస్ఐ

రామసముద్రం, నవంబర్ 8 ప్రభాతవార్త:



మండలంలోని ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే చర్యలు తప్పవని ఎస్‌ఐ రవీంద్రబాబు హెచ్చరించారు. మంగళ వారం స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ స్తానిక బస్టాండు కూడలి ప్రాంతాల్లో ద్విచక్ర వాహనదారులు ఎక్కడ పడితే అక్కడే అడ్డ దిడ్డంగా పెట్టి ట్రాఫిక్‌కు అంతరాయం కల్గిస్తున్నారని, పార్కింగ్‌ను సూచించిన ప్రదేశాల్లో వాహనాలు ఉంచుకోవాలన్నారు. ట్రాఫిక్ వల్ల ప్రజలకు తీవ్ర ఇబ్బంది కలుగుతోందని తెలిపారు. సమావేశంలో ఏఎస్‌ఐ వేణుగోపాల్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్‌మోహన్‌రెడ్డికి క్రైస్తవుల పట్ల చిత్తశుద్ధి లేదు

కడప ఏడురోడ్లు, నవంబరు 8, ప్రభాతవార్త:



నగరంలోని జిల్లా తెదేపా కార్యాలయంలో రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు ఇటే స్వామిదాస్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డికి క్రిస్టియన్లు ఎంతో నమ్మ కంతో ఓటు వేసి గెలిపించారని అయితే వారికి ఎటువంటి మేలు జరగలేదని అన్నారు. క్రిస్టియన్లకు పెళ్లికానుక, విదేశీ విద్య, క్రిస్టియన్ మహిళలకు కుట్టు మిషన్లు, వివిధ పథకాలకు నీరు కార్చారని కేవలం కొంత మంది పాస్టర్లకు మాత్రమే కొద్ది నెలల లబ్ధి చేకూర్చారని చెప్పారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వ హయాంలో క్రిస్టియన్ సోదరులకు జెరూసలేం యాత్రలు, నూతన చర్చీ కట్టడాలు, పెళ్లికానుక, విదేశీ విద్యా అనేక పథకాలకు నిధులు ఇచ్చి లబ్ధి చేకూర్చా రని తెలిపారు. కార్యక్రమంలో క్రిస్టియన్ సెల్ జిల్లా అధ్యక్షులు పెనుబాల శ్రీనివాసులు (ప్రేమ్‌కుమార్), తెదేపా నగర ప్రధాన కార్యదర్శి జలతోటి జయకుమార్, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ నాయకులు వరప్రసాద్, సెలాస్టిన్, పెనుబాల వాణి, ప్రబాకర్ పాల్గొన్నారు.

## కడపలో రూట రాష్ట్ర ఉర్దూ కాన్ఫరెన్స్

కడప ఏడురోడ్లు, నవంబరు 8, ప్రభాతవార్త:



రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూట) ఆధ్వర్యంలో ఈనెల 12న రూట రాష్ట్ర ఉర్దూ కాన్ఫరెన్స్ కడప నగరంలోని షాహిదర్బార్ ఫంక్షన్ హాలులో నిర్వహిస్తున్నామని ముఖ్య అతిథిగా హాజరు కావాలని ఉప ముఖ్యమంత్రి,ఎస్.బి.అంజాద్‌బాషాకు కడప క్యాంపు కార్యాలయంలో కలిసి రూట వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ హిదయతుల్లా, రూట రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా అంజాద్‌బాషా మాట్లాడుతూ ఉర్దూ పాఠశాలల, కళాశాలల బలోపేతానికి ఉర్దూ భాష ఉన్నతికి ఉర్దూ కాన్ఫరెన్స్‌లు దోహదపడతాయని ఉర్దూ విద్యా సంస్థల సమగ్రాభివృద్ధికి, ఉర్దూ భాషాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని రూట రాష్ట్ర ఉర్దూ కాన్ఫరెన్స్‌కు తప్పకుండా హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో రూట రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు సాహిదుల్లా, రాష్ట్ర ఉర్దూ లెక్చరర్స్ వింగ్ రాష్ట్ర కార్యదర్శి డా.వసీవుల్లా, బక్తియారి సాహెబ్, రాష్ట్ర డైరీ కమిటీ ఛైర్మన్ హాజీ అబ్దుల్ హకీం సాహెబ్, కోఛైర్మన్ సయ్యద్ సిరాజుద్దీన్ పాల్గొన్నారు.

## మృతి చెందిన పోలీసుల కుటుంబాలకు అండగా ఉంటాం : ఎస్పీ

కడప క్రైం, నవంబరు 8, ప్రభాతవార్త:



ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఏఆర్ కానిస్టేబుల్ పి.సురేష్‌కుమార్ (ఏఆర్‌పీసీ 3195) కుటుంబానికి, సిద్ధవటం పీఎస్ హెడ్ కానిస్టేబుల్ కె.కొండయ్య కుటుంబాలకు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఒక్కో కుటుంబానికి రూ.2.75లక్షలు ఆర్థిక సాయాన్ని చెక్కు రూపంలో అందజేశారు. ఇందులో ఒక్కో కుటుంబానికి పోలీసు వితరణ నిధి నుంచి రూ.2లక్షలు, రూ.50వేలు విడో ఫండ్, రూ.25వేలు ఫ్లాగ్ ఫండ్ నుంచి మొత్తాన్ని అందజేశారు. పి.సురేష్‌కుమార్ సతీమణి కె.విజయకుమారికి, కె.కొండయ్య సతీమణి సుభాషిణికి ఎస్పీ మంగళవారం జిల్లా పోలీసు కార్యా లయంలో ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరణానంతరం ప్రభుత్వం నుంచి రావాల్సిన బెనిఫిట్స్ త్వరితగతిన అందేలా చూస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో బి.సెక్షన్ సూపరింటెండెంట్ వరలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్ మహజబీన్, పోలీసు అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శంకర్, సభ్యులు ఓబుల్‌రెడ్డి, జగన్ మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## పాత నేరస్తుడు అరెస్ట్...ఐదు ద్విచక్రవాహనాలు స్వాధీనం

బి.కొత్తకోట, నవంబర్ 8 ప్రభాతవార్త :



వివిధ ప్రాంతాల్లో ద్విచక్రవాహ నాల చోరీకి పాల్పడుతున్న మదన పల్లిలోని చంద్రాకాలనీకి చెందిన ఉదయ్‌కుమార్ (26)ను అరెస్ట్ చేసినట్లు బి.కొత్తకోట ఎస్ఐ రామ్మోహన్ తెలిపారు. నిందితుడి వద్ద నుండి ఐదు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. బి.కొత్తకోట మండలంలోని ఆకులవారిపల్లిలో ఒక ద్విచక్రవాహనం చోరీకి గరికావడంతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తును చేపట్టారు. సాంకేతిక పరిజ్ఞానంతో ద్విచక్రవాహనం ఎత్తు కెళ్లిన నిందితుడు బడికాయలపల్లి మార్గంలో వెళుతున్నట్లు గుర్తించి పట్టు కున్నారు. నిందితుడు పాతనేరస్తుడైన మదనపల్లిలోని చంద్రాకాలనీకి చెందిన ఉదయ్‌కుమార్(26)గా గుర్తించారు. ఆయనపై మదనపల్లి, వాల్మీకి పురం, పీలేరు పోలీస్‌స్టేషన్‌లలో కేసులు నమోదయ్యాయి. స్వాధీనం చేసుకున్న ద్విచక్రవాహ నాల విలువ దాదాపు రూ.3.5లక్షలు ఉంటుందని తెలిపారు.

## యాంటీ ర్యాగింగ్ పోస్టర్లు ఆవిష్కరణ

వైవీయూ నవంబర్ 8, ప్రభాతవార్త




విద్యార్థులు ర్యాగింగ్ కు దూరంగా ఉండాలని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ ఇంచార్జ్ వీసీ ప్రొఫెసర్ మునగాల సూర్య కళావతి అన్నారు. మంగళవారం ఉదయం యూని వర్సిటీలో ర్యాగింగ్ పర్యవసానాలను తెలియజేసే పోస్టర్ ను వీసీ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ వైఎస్ఆర్ ఏఫ్ యూ క్యాంపస్ ను ర్యాగింగ్ రహితంగా తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. విద్యార్థులంతా ర్యాగింగ్‌కు దూరంగా ఉండా లన్నారు. సీనియర్ విద్యార్థులు జూనియర్ విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగాలన్నారు. ర్యాగింగ్ నియంత్రణకు వర్సిటీలో ప్రత్యేక కమిటీలను నియమించడం జరిగిందన్నారు. యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ ఈ.సీ సురేంద్ర నాథ్ రెడ్డి మాట్లాడుతూ ర్యాగింగ్‌ను పూర్తిస్థాయిలో నిరోధించడం జరుగుతోం దన్నారు.విద్యార్థులు ర్యాగింగ్‌కు పాల్పడి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, మీ తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకు రావాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రిజిస్ట్రర్ రాజేష్ కుమార్ రెడ్డి, సూపర్డెంట్ పవన్ కుమార్ రెడ్డి, యాంటీ ర్యాగింగ్ కమిటీ మెంబెర్స్,పాల్గొన్నారు.

## శ్రీబాగ్ ఒప్పందంపై విద్యార్థులకు అవగాహన సదస్సు

జమ్మలమడుగు, నవంబరు 8, ప్రభాతవార్త:



స్థానిక జమ్మలమడుగు పట్టణంలోని ఐటీఐ కళాశాలలో పప్పూరి రామాచార్యుల జయంతి సందర్భంగా శ్రీబాగ్ ఒప్పందం అమలుకై విజయవాడలో ఈనెల 16వ తేదీన జరిగే రాయలసీమ సత్యాగ్రహం గురించి మాట్లాడడం జరుగుతుంది. ఈ సందర్భంగా మంగళవారం రాయలసీమ పరిరక్షణ సంఘం రాష్ట్ర కన్వీనర్ ములపాకు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీబాగ్ ఒప్పందం అనేది రాసుకొని దాదాపు 70 ఏళ్ల పూర్తయినప్పటికీ ఈ ఒప్పందం అమలుకు నోచుకో లేదన్నారు. అప్పటి మద్రాస్ రాష్ట్రం నుంచి విడిపోతున్న సమయంలో రాయల సీమ వారు ఆంధ్రతో కలిసి ఉండమని మద్రాస్ రాష్ట్రంలో అయినా ఉంటాం లేకుంటే ప్రత్యేక రాయలసీమ రాష్ట్రాన్ని కోరారని కానీ అప్పటి పెద్దలైన ప్రకాశం పంతులు రామాచారిలు కడప కోటిరెడ్డి లాంటి పెద్దల చెరువుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలిసి ఉండడానికి ఒప్పుకొని శ్రీబాగ్ ఒప్పందాన్ని రాసుకున్నారని తెలి పారు. ఆ ఒప్పందం ప్రకారం రాయలసీమలో రాజధాని మరియు ఆంధ్ర ప్రాంతంతో సమానంగా 123 ఎమ్మెల్యే సీట్లు రాయలసీమలో ఉండాలని చెప్పారు. ఇప్పటికైనా ఒప్పందం ప్రకారం రాయలసీమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాయల సీమ విద్యార్థిసమితి నాయకులు శ్రీహరిరాజు, శేఖర్‌రెడ్డి, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

## డాక్టర్ వైఎస్ఆర్‌ఎఫ్‌యూలో ప్రపంచ పట్టణ ప్రణాళిక దినోత్సవ వేడుకలు


వైవీయూ నవంబర్ 8, ప్రభాతవార్త



ప్రపంచ పట్టణ ప్రణాళిక దినోత్సవం సందర్భంగా, డాక్టర్ వైఎస్ఆర్ ఎఫ్‌యూ లో మంగళవారం నిర్వహించిన ప్రణాళిక విభాగం "భారతదేశంలో పట్టణ ప్రణాళిక యొక్క పరిణామం భవిష్యత్ నగరాల కోసం విజన్" అనే అంశంపై వెబ్‌నార్‌ను నిర్వహించడం జరిగింది. ప్రణాళికా విభా గంలో రీతు మెర్సీ సందీప్ పీకే అధ్యాపకులు వెబ్‌నార్‌ను నిర్వహించారు. ఇంచార్జ్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మునగాల సూర్యకళావతి, రిజిస్టర్ ప్రొఫెసర్ ఈసీ సురేంద్ర నాథ్ రెడ్డి పోషకుడిగా కోర్స్ చైర్‌గా వ్యవహరించారు. గౌరవ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఈసీ సురేంద్రనాథ్ రెడ్డి ఇటీవల కాలంలో యూనివర్సిటీ ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ చేస్తున్న కార్యకలాపాల గురించి మాట్లాడారు. సూర్య కళావతి వెబ్‌నార్ థీమ్ గురించి పరిచయం చేస్తూ, ఇటీవలి కార్యక్రమాలు స్మార్ట్ సిటీల వంటి విధానాల ప్రాముఖ్యత గురించి ప్రస్తుత నగరాల అభివృద్ధిలో అర్బన్ ప్లానర్ల పాత్ర ప్రాముఖ్యతను జోడించారు. కార్యక్రమంలో వి.సాయి శేశిధర్,డిప్యూటీ రిజిస్టర్ రాజేష్ కుమార్‌రెడ్డి, సూపర్డెంట్ పవన్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ వెబ్‌నార్ పాల్గొన్న వారందరికీ పార్టిసిపేషన్ డిజిటల్ సర్టిఫికెట్లు పంపిస్తామని వెబ్‌నార్ కో-ఆర్డినేటర్లు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

పీలేరు, కలకడ, నవంబరు 8 ప్రభాతవార్తః



ప్రజా సమస్యల పరిష్కారమే మా ధ్యేయం అని పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు చింతల రామ చంద్రారెడ్డి కొనియాడారు. మంగళవారం మండలం లోని కోటగుడిబండ పంచాయతీలో తెట్టు, పాపుగారిపల్ల, గుడిబండ గ్రామాలలో నిర్వహించిన గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర సీఎం జగనమోహన్‌రెడ్డి తన తండ్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అడుగుజాడల్లో పయనిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించేం దుకు కషిచేస్తున్నారని కొనియాడారు. గ్రామాలలో ఇప్పటివరకు వికలాంగ, వద్దా ప్యం వితంతు, ఒంటరి మహిళ పింఛన్లు రానివారు అర్హులు ఉంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీదేవి రవి కుమార్, కలికిరి మార్కెట్ కమిటీ ఛైర్మన్ రవికుమార్‌రెడ్డి, మండల ఆర్‌బీకే ఛైర్మన్ హరినాధరెడ్డి, తదితర వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బసవలింగేశ్వరస్వామిని దర్శించుకున్న వ్యవసాయాధికారి

జమ్మలమడుగు, నవంబరు 8, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలంలోని బొందల కుంట గ్రామంలో ఉన్న ప్రసిద్ధ పురాతన పుణ్యక్షేత్రమైన బసవ లింగేశ్వర స్వామి వారిని మండల వ్యవ సాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి దర్శనం చేసుకొని స్వామి వారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందినట్లు ఆయన తెలిపారు. ఆలయ చరిత్ర, విశిష్టతను గురించి ఆలయ పూజారులు ఆయన కు వివరించారు. అనంతరం కోన రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భోజనం చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఎంపీఈఓ బత్తల గంగయ్య మరియు రైతు సోదరులు గూటల రామకృష్ణ, గూటం అమర్, గూటం జయానంద్, ఎరువుల దుకాణం డీలర్ మారెడ్డి గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## మా బాధ్యతలకు కట్టుబడి ఉంటాం

జమ్మలమడుగు, నవంబరు 8, ప్రభాతవార్త:



పార్టీని నమ్ముకొని ఉన్నందుకు మాకు మీరిచ్చిన బాధ్యతలకు కట్టుబడి ఉంటా మని నూతనంగా పదవులు చేపట్టి న తెదేపా నాయకులు తెలిపారు. మంగళ వారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఇన్ ఛార్జి చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డిని కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి పొన్నతోట మల్లికార్జున మాట్లాడుతూ జిల్లా తెలుగు రైతు కమిటీలో నూతనంగా మన నియోజకవర్గంలోని పెద్దముడియం మండలం పెద్దపసుపులకు చెందిన పుల్లారెడ్డిని, జమ్మలమడుగు మండలం నర్సోజీ కొట్టాలకు చెందిన గురుభాస్కర్‌ను కార్యనిర్వాహక కార్యదర్శిగాను, అధి కార ప్రతినిధులుగా జమ్మలమడుగు మండలంలోని గూడెం చెరువుకు చెందిన రమణయ్య, పాటికి చెందిన రామస్వామిని, మీడియా కోఆర్డినేటర్‌గా కొత్తరోడ్డుకు చెందిన చౌదయ్యను ఎన్నుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్య దర్శి జంబాపురం రమణారెడ్డి, గూడెం చెరువు అంజి, అనంతయ్య, ఈశ్వర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా సత్యనారాయణ స్వామి వ్రతం

ప్రొద్దుటూరు క్రైం, నవంబరు 8, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరులోని ఆశ్రమంలో కార్తీక పౌర్ణమి పర్వదినం పురస్కరించుకొని శ్రీ విశాలాక్షి మాత సమేత ముక్తేశ్వర స్వామి వారికి పంచలింగేశ్వర స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ప్రత్యేక అభిషేక, పూజా కార్యక్రమంలు నిర్వహించారు. సాయంత్రం ప్రదోశవేశల్లో ఆకాశ దీపం, దీపోత్సవం, జ్వాలా తోరణం, శివ నామ భజన మరియు శ్రీ రామసహిత సత్యనారాయణ స్వామివ్రతాన్ని నిర్వహించారు.

## భావన టౌన్‌షిప్‌కు ఇచ్చిన పాత నేషనల్ హైవే రోడ్డును రద్దు చేయాలి : ఆర్‌సీపీ

కడప ఏడురోడ్లు, నవంబరు 8, ప్రభాతవార్త:



రియల్ ఎస్టేట్ మాఫియా బుద్ధ ఇన్‌ఫ్రా లిమిటెడ్‌కు ఇచ్చిన నేషనల్ హైవే (పాత మూలవంక వంతెన) రోడ్డును రద్దు చేయాలని రాయలసీమ కమ్యూనిటీ పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో నేషనల్ హైవే ఆర్‌అండ్‌బీ కార్యాలయం ముందు రాయలసీమ కమ్యూనిసట్టు పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ భావన టౌన్ షిప్ రూ.3లక్షలు ఉన్న సెంటు ధర ఈ రోజు రూ.13లక్షలకు పెరిగిందని ఆ రకంగా ప్రజలకు కోట్ల రూపాయల నష్టం చేకూరిందని విమర్శించారు. దీనికి ఆర్‌అండ్ అధికారులు అప్పనంగా రోడ్డు అప్పగించమే కారణమని విమర్శించారు. ఇప్పటికైనా నేషణల్ హైవే అథారిటీ అధికారులు స్పందించి తక్షణమే రోడ్డును స్వాధీనం చేసుకోనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి యువజన సంఘం రాక్రకార్యదర్శి శంకర్, రాయల సీమ కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి శేఖర్, నగర కార్యదర్శి మగ్బుల్ బాషా, నగర కార్యదర్శి ఖాసీం, గంగన్న, ప్రతాప్‌రెడ్డి, లక్ష్మీదేవి, ఖాసీం, గంగన్న, ప్రతాప్‌రెడ్డి, శ్రీని వాసరెడ్డి, మునిరెడ్డి, శశికుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు చేయకపోవడం బాధాకరం : ఒంటేరు

ప్రొద్దుటూరు నవంబర్ 8, ప్రభాతవార్త

దేశంలోని పలు రాష్ట్రాల్లో సిపిఎస్ రద్దు అవుతున్నా సిపిఎస్ వ్యతిరేక ఉద్యమం ప్రారంభమైన మన రాష్ట్రంలో మాత్రం ఇప్పటివరకు రద్దు కాకపోవడం బాధాకరమని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. ప్రొద్దుటూరులోని పశు వైద్య కళాశాలలో మంగళవారం ఆయన సహాయ ఆచార్యులు, సహ ఆచార్యులు, కాంట్రాక్టు బోధన సిబ్బందిని కలసి వారి సమస్యల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగుల భవిష్యత్తుకు భరోసా ఇవ్వని సిపిఎస్ పింఛను పథకానికి వ్యతిరేకంగా రాష్ట్రంలో ఎన్నో సంవత్సరాలుగా ఉద్యమాలు జరుగుతున్నా సిపిఎస్ రద్దుకు అడుగులు వేయకపోవడం శోచనీయమన్నారు. సిఏఎస్ ను క్రమం తప్పకుండా ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహించాలన్నారు. రాష్ట్రంలో కాంట్రాక్టు వ్యవస్థను రద్దుచేసి అధ్యాపకులు ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలన్నారు. కార్యక్రమంలో సహాయ ఆచార్యులు హరిప్రియ, డాక్టర్ గజ్జల వేమ నారాయణరెడ్డి, డాక్టర్ నాగేశ్వరరావు, ఏపీ సీపీఎస్‌ఈఏ క్రమశిక్షణ సంఘం ఛైర్మన్ జనార్దన్ రెడ్డి, విశ్రాంత పీడీ కోటా ఓబుళరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు నవంబర్ 8, ప్రభాతవార్త



రాష్ట్రంలో పేదరికమే అర్హతగా అర్హులైన ప్రతి ఒక్కరికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గోపవరం పంచా యతీ పరిధిలో ఇందిరానగర్ రాజీవ్ నగర్, ఎస్సీ కాలనీలలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సంద ర్భంగా ప్రతి గడపకు వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు తీరుపై ఆరా తీశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా గుర్తించిన అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి సచివాలయానికి 20 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారన్నారు. కార్యక్రమంలో పొద్దుటూరు మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్‌యాదవ్ మండల ఉపాధ్యక్షులు ఆసం దస్తగిరిరెడ్డి సర్పంచ్ గద్దె మోష ఉపసర్పంచ్ బీరం రాఘ వేంద్రారెడ్డి మాజీ సర్పంచ్ దేవి శ్రీ ప్రసాద్ రెడ్డి, వైసిపి నాయకులు గంజికుంట శివారెడ్డి ఓబులరెడ్డి వార్డు మెంబర్ గోవిందరాజులు ప్రసాద్‌రెడ్డి వేమారెడ్డి కృష్ణారెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి కమల్, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై కేంద్రమంత్రికి ఫిర్యాదు

ప్రొద్దుటూరు నవంబర్ 8, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని రాజుపాలెం మండలం టంగుటూరు గ్రామం పట్టణంలోని ఘరన్న కొట్టాలలో మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి స్థానిక వైకాపా నాయకులు అడ్డు పడుతున్నారని కేంద్ర సాంఘిక సంక్షేమ శాఖ సహాయ మంత్రి నారాయణస్వామికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గొర్రె శ్రీని వాసులు ఫిర్యాదు చేశారు మంగళవారం కడప జిల్లా పర్యటనలో భాగంగా కడపకు విచ్చేసిన కేంద్ర మంత్రి నారాయణ స్వామికి రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్ నాయుడుకు ఆయన స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా కేంద్ర మంత్రిని కలిసి పొద్దుటూరు నియోజకవర్గం లోని మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి వైకాపా నాయకులు అడ్డుపడుతున్నారని ఆయన దృష్టికి తీసుకెళ్లారు దీనిపై స్పందించిన మంత్రి పక్కనే ఉన్న జిల్లాస్థాయి అధికారులను ప్రశ్నించి కలెక్టర్ ఆఫీస్‌లో జరిగే సమీక్ష సమావేశంలో ఈ సమస్య లను ఎజెండాలో చేర్చి చర్చించాలని ఆదేశించారు కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కర్నాటి ఎల్లారెడ్డి ప్రొద్దుటూరు బిజెపి పట్టణ అధ్యక్షులు పి సుబ్ర హ్మణ్యం సంచార జాతుల రాష్ట్ర అధ్యక్షులు చంద్రశేఖర్ చేతివృత్తి కళాకారులు జిల్లాకు కన్వీనర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## 13 నుంచి 17 వరకు శ్రీశ్రీశ్రీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు

లక్కిరెడ్డిపల్లె, నవంబరు 8, ప్రభాతవార్త:

లక్కిరెడ్డిపల్లె మండలం కుర్నూతల పంచాయతీలోని దేవలంపల్లెలో వెలసిన శ్రీశ్రీశ్రీ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలను ఈనెల 13న ప్రారంభించి 17వ తేదీ వరకు 5 రోజుల పాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు జగన్ మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 13న ఉదయం గంగా నయనం, గణపతి పఉూఏజతో ప్రారంభించి పారాయణం కలిసి పూజలు సాయంత్రం వేళల్లో హోమాలు, పూజలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. రోజు ఒక్కొక్క కార్యక్రమాలు స్వామి వారికి జరుగుతుతాయని చివరి రోజు 17న శ్రీచెన్నకేశవస్వామి, శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణోత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. భక్తాదులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని స్వాములవారి కల్యాణోత్సవం తిలకించాలని వారు తెలిపారు.

## పంటలు పరిశీలించిన మండల వ్యవసాయాధికారి

జమ్మలమడుగు, నవంబరు 8, ప్రభాతవార్త:



ముద్దనూరు మండలం రాజుగురువాయి పల్లె గ్రామంలో రబీ సాగులో శనగ మరియు మినుము పంటలను పరిశీలించినట్లు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. శనగ పంట పొలంలో పచ్చ పురుగు ఉధృతి కనిపిస్తూ ఉందని దీని నివారణకు ఇమామెక్టిన్ బెంజెట్ అనే మందును ఎకరానికి 200 లీటర్ల నీటిలో 80 గ్రాములు కలిపి పిచికారి చేయాలన్నారు. ఫ్లూ బెండమైడు అనే మందును ఎకరానికి 60 ఎంఎల్ 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని చెప్పారు. మినుము పంటలో పచ్చ పురుగు నివారణకు క్లోరీ పైరిపాస్ సైపర్ మైత్రిన్ కాంబినేషలో లీటరు నీటికి 2 ఎంఎల్ కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛభారత్ నిర్వహణ

వేంపల్లె, నవంబరు 08, ప్రభాతవార్త :




వేంపల్లెలోని వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో మంగళ వారం స్వచ్ఛభారత్ కార్యక్ర మం నిర్వహించారు. కళాశా లలోని తరగతి గదులు, కళాశాల ఆవరణలోని వ్యర్థా లను, కంపచెట్లను తొలగిం చి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో 25మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబుళరెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

## ఖాళీ ప్రదేశాలలో చెత్త వేయవద్దు

పులివెందుల రూరల్, నవంబరు 08, ప్రభాతవార్త :




పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఖాళీ ప్రదేశా లలో చెత్త వేయవద్దని ము న్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ సూచించారు. పులివెందులలోని వెంకటప్ప హై స్కూల్లో మంగళవారం విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడి, పొడి, హానికర చెత్తలను వేర్వేరుగా నిర్దేశించిన బుట్టలలో వేసి చెత్త సేకరించేందుకు వచ్చే సిబ్బందికి అందించాలని తెలిపారు. మొక్కలను పెంచాలని, తద్వారా పర్యావరణ కాలుష్యం తగ్గుతుందన్నారు. పిల్లలు ఎక్కువ సమయంలో సెల్‌ఫోన్లు చూడవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమీషనరు నరసింహారెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడే మండల సర్వసభ్య సమావేశం

–ముస్తాబవుతున్న సభా భవనం

టి.సుండుపల్లి.నవంబర్ 08 ప్రభాతవార్త



మండల పరిషత్ సర్వస భ్యసమావేశము నేడు జరగను న్నదని మండల అభివృద్ధి అది కారి కె.రామచంద్రయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పరిషత్ అధ్యక్షులు అమర్‌నాథరెడ్డి రాజంపేట శాసన సభ్యు డు మేడా మల్లిఖార్జున రెడ్డి హాజరవుతారన్నారు. సమావేశానికి అన్ని శాఖల అధికారులు వారి శాఖల సమా చారంతో తప్పక హాజరు కావాలన్నారు. అలా హాజరుకాని పక్షంలో వారి శాఖాధికారులకు జిల్లా కలెక్టర్‌కు సంజాయిషీ ఇచ్చుకో వలసి ఉంటుందని అన్నారు. అంతేకాక ఇది వరకు సభా భవనము సమావేశాలకు అనగా ఫర్నీచర్ సౌకర్యం తక్కువగా ఉండదన్నారు. ఆధునీకరణ చేశామన్నారు.

## 816 మంది పట్టభద్రులు ఓటర్లుగా నమోదు

రామాపురం.నవంబర్ 08 ప్రభాతవార్త



శాసనమండలి నియోజకవర్గ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎన్నికల సంబందిం చి రామాపురం మండలంలో 816 మంది ఓటర్లు ఉపాధ్యా యులు, పట్టభద్రులు నమోదు చేసు కున్నట్లు తహశీల్దార్ సత్యానందం ఎంపిడివో హైదర్‌వలి అన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించి ముసాయిదా ఓటర్ల జాబితాను రూపొందించడం జరిగిందన్నారు. ఇందులో పట్టభద్రులు మండలంలో 73 మంది, అలాగే ఉపాధ్యాయులు 43 మంది ఎమ్మెల్సీ ఎన్నికల సంబందించి ఓటర్లుగా నమోదు అయినట్లు వారు తెలిపారు. నమోదు చేసిన జాబితాలను ఎలక్ట్రోల్ అధికారికి పంపించడం జరిగిందని వారు తెలిపారు.

## కేంద్రమంత్రి నారాయస్వామి రాక

రైల్వేకోడూరు రూరల్, నవంబరు 8 ప్రభాతవార్త

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఎస్.ఉప్పరపల్లె, చిట్వేలి మండలాల్లో కేంద్రమంత్రి నారాయణస్వామి పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి నాయకులు, ఫీడ్‌బ్యాక్ లీడర్ సాయిలోకేష్ తెలిపారు. ఇటీవల దళిత గ్రామాల్లో ప్రధానమంత్రి చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించి వారిని అన్ని రంగాల్లో ముందుకు తెచ్చేందుకు ప్రధానమంత్రి కేంద్రమంత్రిని పంపుతున్నారని వారు అన్నారు. ఇప్పటికే రైల్వేకోడూరు నియోజకవర్గంలో బిజెపి పార్టీపై ఎన్నో ఆశలు పెట్టుకొన్నారని, ఉప్పరపల్లె గ్రామం నందు సహపంక్తి భోజనాన్ని నిర్వహి స్తున్నారన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సాయిలోకేష్ కార్య కర్తలకు సూచించారు.కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా ఉపాధ్యక్షుడు వాకచర్ల సుబ్బారావు, తోట శ్రీనివాసులు, సుబ్బారావు, బిజెపి ప్రముఖులు పాల్గొన్నారు.

## మృతదేహం కోసం గాలింపు

కొండాపురం, నవంబరు 08, ప్రభాతవార్త :





కొండాపురం మండలంలో ని టి.కోడూరు గ్రామానికి చెం దిన గురిజాల రామాంజినేయు లురెడ్డి సోమవారం తాడిపత్రి మండలం వంగనూరు గ్రామం వద్ద పెన్నానది దాటుతుండగా గల్లంతయ్యారు. మృతదేహం కోసం తాడిపత్రి రూరల్ పోలీసులు, కొండాపురం మండలంలోని తాళ్లప్రొద్దుటూరు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సోమ వారం మధ్యాహ్నం నుండి మంగళవారం సాయంత్రం నుండి గజ ఈతగాళ్లు, తెప్పలతో గాలింపు చర్యలు చేపట్టారు. పెన్నానది ప్రవాహం ఎక్కువ కావడంతో గాలింపు చర్యలకు ఇబ్బంది కలుగుతోంది. ఇంకా మృతదేహం దొరకలేదు. ఎగువ నుండి వచ్చే నీటిని నిలిపివేయించడంతో ప్రవాహం కాస్త తగ్గడంతో మంగళవారం గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి కావడంతో ఆపివేసి బుధవారం కూడా గాలింపుచర్యలు చేపడతామని తాళ్లప్రొద్దుటూరు ఎస్సై రవికుమార్ పేర్కొన్నారు. నదీ పరివాహక ప్రాంతంలో ఎక్కడైనా రామాంజినేయులురెడ్డి మృతదేహం తేలితే సమాచారం ఇవ్వాలని ఆయన తెలిపారు.

## ప్రభుత్వ స్థలంలో ఆక్రమణను అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

గాలివీడు.నవంబర్ 08 ప్రభాతవార్త



మండల కేంద్రం పెద్దూరు లోని స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయం ఎదురుగా ఉన్న ప్రభు త్వ స్థలంలో అక్రమంగా నిర్మిస్తు న్న రేకుల షెడ్‌ను రెవెన్యూ అధికారులు అడ్డుకున్నారు. మంగళవారం స్థనిక వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటి సభ్యుల పిర్యాదు మేరకు స్పందించిన రెవెన్యూ యంత్రాంగం గాలివీడు 1 విఆర్‌వో వెంకటేష్, విఆర్ఎ కుమార్‌లు సంఘటనా స్థలాన్ని పరిశీలించి సర్వే నంబర్ 1299-1 ప్రభుత్వ స్థలంలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టరాదని హెచ్చరించారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు ఆలయానికి అనుసందానంగా ఉన్న గోశాల గాని, ఆలయ భూములును కాని భవిష్యత్తులో ఆక్రమణలు జరగకుండా ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ కార్యాలయంలో డీటి తిమ్మారెడ్డిని కలసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## గ్రహణంతో ఆలయాలు మూసివేత

గాలివీడు.నవంబర్ 08 ప్రభాతవార్త



మంగళవారం వచ్చిన చంద్రగ్రహణంతో మండలం లోని పలు దేవాలయాలు మూసివేశారు. చంద్రగ్రహ ణం మద్యాహ్నం రెండన్నర నుంచి సాయంత్రం 6 గం టల వరకు ఏర్పడింది. ముఖ్యంగా మండలంలోని ప్రధాన దేవాలయాలయిన ఎగువ గొట్టివీడులోని ఉమామహేశ్వర ఆలయం, గాలివీడు కస్పాలోని వెంకటే శ్వర ఆలయం, గేట్ సమీపంలోని రామాలయం, నూలివీడు పంచాయతీ నక్కల వాండ్లపల్లెలోని ఈశ్వరుని ఆలయంతో పాటు ఇతర గ్రామ పంచాయతీలోని ఆలయాలన్నీ గ్రహణం కారణంగా ఆలయ పూజారులు మూసివేశారు. కార్తీక పౌర్ణమి అయినప్పటికి చంద్రగ్రహణం రావడంతో కార్తీక దీపాలను సోమవారం రాత్రి శివాలయాలలో మహిళలు వెలిగించారు. గ్రహణం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన వీధులన్నీ జన సంచారం లేకుండా బోసిపోయాయి. చాలా మంది తల్లిదండ్రులు చిన్న పిల్లలను గర్భిణీ స్త్రీలను గ్రహణ సమయంలో బయటికి రాకుండా చూసుకున్నారు.

## మల్బరీ సాగుతో అధిక లాభాలు

–సెరికల్చర్ ఏడి ఎస్ రవీంద్రనాథ్

రామాపురం.నవంబర్ 08 ప్రభాతవార్త




రైతులు మల్బరీ సాగు చేయడం వల్ల అధిక లాభాలు పొందవచ్చని సెరికల్చ ర్ ఏడి ఎస్ రవీంద్రనాథ్ అన్నారు. మండలంలోని చిట్లూరు గ్రామంలో పట్టుబడి కార్యక్రమం లో భాగంగా మంగళవారం రాజా రైతు పొలం వద్ద రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ రైతులు వివిధ రకాల పంటలు సాగు చేసి నష్టాలతో ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలను మనం చూస్తున్నాం అని మల్బరీ సాగు చేసి నష్టపోయిన రైతులు ఆత మ్రహత్యలు చేసుకున్న సంఘటనలు ఎక్కడా లేవన్నారు. ఇతర పంటల సాగు చేస్తే ఒక్క కాపు వరకే వస్తుందని మల్బరీ సాగు చేస్తే 20 సంవత్సరాలు వరకు సాగు చేసుకోవచ్చునా న్నరు. మల్బరీ షెడ్లు వేసుకునేందుకు ఎస్సీ, ఎస్టీ రైతులకు షెడ్డు నిర్మాణానికి మూడు లక్షల అరబై వేలు ఇతరులకు మూడు లక్షలు, మల్బరీ మొక్కలు నాటడానికి ఎకరాలకు ఎస్సీ, ఎస్టీలకు 22500 ఇతరులకు 18750 మల్బరీ పరికరాలు కొనుగోలుకు రూ.76 వేలు సబ్సీడి ఇవ్వబడుతుందన్నారు. చిన్న షెడ్‌లకు ఇతరులకు 2,25,000, ఎస్సీ ఎస్టీలకు 2,75,000 రూపాయలు షెడ్ల నిర్మాణాలకు ఇవ్వడం జరుగిందన్నారు. అన్నమయ్య జిల్లాలో కొందరు యువకులు సాఫ్ట్‌వేర్ రంగాన్ని వదిలి మల్బరీ సాగుపై ఆసక్తి చూపుతూ లక్షల రూపాయలు ఆర్జిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఏ ఎస్‌వో నాగసుబ్బరాయుడు మాట్లాడుతూ షెడ్డు నిర్మాణానికి కావాల్సిన కొలతలు చెట్ల మద్యన దూరము ఎలా సాగు చేసుకోవాలి, మొక్కకు మొక్కకు మద్య దూరం షెడ్డు నిర్మాణపు ఏర్పాట్లు ఇతర వాటిపై రైతులకు వివరించారు. అనంతరం క్షేత్ర స్థాయిలో రైతులకు చూపించడానికి రాజా సాగు చేసిన మల్బరీ సాగు పంటను పరిశీలించి రైతులకు మల్బరీ సాగు మెలుకువలను వివరించారు. ఈ కార్యక్రమ్లంఓ సూపరిడెంట్ చాంద్‌బాషా, టీవో విశ్వనాధరెడ్డి, రెడ్డినాయక్, వీఎస్‌ఏ వెంకటరమణ, రైతులు పాల్గొన్నారు.

## రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ

రాయచోటి టౌన్.నవంబర్ 08 ప్రభాతవార్త



రాయచోటి పట్టణం ఏరియా ఆసుపత్రిలో మంగళవారం లయన్స్ క్లబ్ ఆద్వ ర్యంలో డివిఎస్ చక్రవర్తి రెడ్డి జన్మదినం సందర్భంగా రోగులకు పండ్లు, బ్రెడ్ ఆయన త ండ్రి హరినాధరెడ్డి చేతులు మీదుగా పంపిణీ చేశారు. చక్రవర్తి రెడ్డి తమ కళాశాల నుంచి చాలా మంది పేద విద్యార్థులకు ఉచితంగా చదువులు అం దించిన వ్యక్తి అని లయన్స్ క్లబ్ అద్యక్షుడు షేక్ మహమ్మద్ అన్నారు. అలాగే రోగులకు జన్మదినం సందర్భంగా పండ్లు, బ్రెడ్ పంపిణీ చేయడం శుభపరిణామ మని సీనియర్ వైద్యులు మహేశ్వర్ రాజు అన్నారు. లయన్స్ క్లబ్ సభ్యులు ని స్వార్ధంతో ప్రజలకు మంచి సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు హరీష్‌చంద్ర, కళాశాల సిబ్బంది జనార్దన్ రెడ్డి, గురుశంకర్‌రెడ్డి, రామాంజులు, మహబూబ్‌బాష, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం సందర్భంగా ఆలయాలు మూసివేత

రైల్వేకోడూరు, నవంబరు 8 ప్రభాతవార్త

రైల్వేకోడూరు పట్టణంలోని భుజంగేశ్వరస్వామి దేవాలయం, వేంకటేశ్వరస్వా మి దేవాలయం, సాయిబాబా తదితర ఆలయాలను చంద్రగ్రహణం సందర్భంగా మూసివేస్తున్నట్లు సంబంధిత ఆలయాల అర్చకులు భుజంగేశ్వర దేవాలయ చైర్మన్ పోకల సుబ్బరాయుడులు తెలిపారు. ముఖ్యంగా దేవాదాయశాఖ ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని, ముఖ్యంగా చంద్రగ్రహణం సందర్భంగా రైల్వేకోడూరు పట్టణంలోని దేవాలయాలను పూర్తి స్థాయిలో మూసి వేస్తున్నామని వారు తెలిపారు.

## చంద్రగ్రహణం కారణంగా కోదండరామాలయం మూసివేత

ఒంటిమిట్ట నవంబర్ 8 ప్రబాతవార్త:

స్దానిక కోదండరామాలయాన్ని మంగళవారం ఉదయ ం చంద్రగ్రహణం కారణంగామూసి వేశారు. ఉదయ ం 8.30 గంటలకు ఆలయాన్ని ఆర్చకులు మూసి వేశారు. సాయంత్రం వరకు చంద్రగ్రహణం కారణంగా ఆలయాన్ని మూసి వేస్తున్నట్లు ఆలయ ఆదికారులు తెలిపారు. ఆలయన్ని తిరిగి మంగళవారం రాత్రి 8.45 నిమిషాలకు తెరిచారు. కానీ భక్తులకు దర్శనం మాత్రం బుధవారం ఉదయం నుంచి కల్పిస్తున్నట్లు ఆదికారులు తెలిపారు. గ్రహణం తరువాత ఆల యాన్ని శుద్ది చేసి ప్రత్యేకపూజలు చేశారు.

## భాష్యం పాఠశాలలో ఉత్సాహంగా స్పోర్ట్స్ మీట్

కడప ఎడ్యుకేషన్, నవంబరు 8, ప్రభాతవార్త:

కడప నగరం స్థానిక ఐటీఐ సర్కిల్‌లో ఉన్న భాష్యం విద్యా సంస్థల్లో స్పోర్ట్స్ మీట్ ఘనంగా నిర్వహించారు. కడప మున్సిపల్ స్టేడియంలో స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. అనేక రకాల ఆటలను నిర్వహించడం జరిగింది. సబ్ జూనియర్, జూనియర్ మరియు మూడు విభాగాలుగా విభజించి ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొనేలా విద్యార్థులను ప్రోత్సహించారు. ఖోఖో, కబడ్డీ, క్రికెట్, లాంగ్‌జంప్, రన్నింగ్ నిర్వహించారు. మీట్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా పాఠశాల జోనల్ ఇ న్‌ఛార్జి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో చదువుతోపాటు శారీరక దృఢత్వం విద్యార్థులకు అవసరమన్నారు. క్రీడలపైన ప్రోత్సహించడం ఆనవాయితీగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు చిట్వేలిలో మెగా రక్తదాన శిబిరం

హాజరు కానున్న కేంద్ర మంత్రి

చిట్వేలి, నవంబరు 8 ప్రభాతవార్త

99 సార్లు రక్తదానం చేసి యువతకు స్ఫూర్తిగా నిలిచిన దొడ్లవాగు వేణుగోపాల్ 100వ సారి రక్తదానాన్ని ఇస్తూ మానవత, సిహెచ్ఎస్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో చిట్వేలి ఉన్నత పాఠశాలలో బుధవారం ఉదయం 8 గంట ల నుంచి నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరానికి సోషల్ జస్టిస్ ఎంపవర్‌మెం ట్‌శాఖ మాత్యులు నారాయణస్వామి వస్తున్నట్లు రాజంపేట బిజెపి ఫీడ్‌బ్యాక్ కమిటి సభ్యులు సాయిలోకేష్, మండల బాధ్యులు ఆకేపాటి వెంకటరెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా దొడ్లవాగు వేణుగోపాల్ మాట్లాడుతూ రక్తదాతలకు నిలయంగా పేరొందిన చిట్వేలికి మంత్రి ఆనందంగా ఉందన్నారు. ప్రతిఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని చిట్వేలి ఖ్యాతిని దేశానికి చేరేటట్లు చిట్వేలి మండల ప్రజలు బాధ్యతలు తీసుకొని విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని వారు కోరారు.

## క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కారానికే

పెనగలూరు, నవంబరు 8 ప్రభాతవార్త



క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలన్నింటిని పరిష్కరించేందుకే గడప గడప కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రభుత్వవిప్, రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. మండల పరిధిలోని అనంతంపల్లె పంచాయితిలో పాత పల్లె, అరుంధతివాడ, పూలతోటవారిపల్లె, పొందలూరు పంచాయితిలోని ఈడిగ పల్లె, వడ్డిపల్లె తదితర గ్రామాల్లో గడప గడప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ మాట్లాడుతూ అరుంధతివాడలోని 2, 3 సమస్యలు ఉన్నాయని, వాటిని తక్షణ పరిష్కారానికి ఎంపిడిఒ వరప్రసాద్ చొరవ చూపి పరిష్కరించాలని తెలియజేశారు. వాలంటీర్లకు తగు సూచనలు, సలహాలిచ్చారు. ఈ సందర్భంగా ఎపి స్కిల్‌డెవలప్‌మెంట్ ఛైర్మన్ అజయ్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలన్నీ క్షేత్ర స్థాయిలో అందినప్పుడు ప్రభుత్వం పని చేస్తున్నట్లు అని, మంగళవారం గడప గడప కార్యక్రమంలో ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాయని, ఎటువంటి సమస్యలు తమ దృష్టికి రాలేదని, ప్రజలు చిరునవ్వుతో స్వాగతం పలుకుతున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ రైతు సలహామండలి ఛైర్మన్ పంజం సుకుమా ర్‌రెడ్డి, తహశిల్దారు వరప్రసాద్, పెనగలూరు వ్యవసాయ సలహాదారు సిద్దవరం శ్రీనివాసులరెడ్డి, రెడ్డయ్యనాయుడు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

## న్యాయం కోసం ఆర్‌డిను ఆశ్రయించిన రామ్‌నగర్ బాధితులు

స్థలంలో ఎవరు ప్రవేశించకుండా నోటీసులు జారీ చేసిన తహశిల్దారు

రాజంపేట అర్బన్, నవంబరు 8 ప్రభాతవార్త



రాజంపేట పట్టణం రామ్‌నగర్‌లోని సర్వేనంబరు 968లో తమకు స్థలం విక్రయించి మరలా దౌర్జన్యంగా పనులు చేపట్టిన వారిపై చర్యలు తీసుకొని న్యా యం చేయాలని బాధితులు రాజంపేట ఆర్‌డిఒ ఎం.కోదండరామిరెడ్డిని మంగళ వారం కలిశారు. దౌర్జన్యంగా పులివెందుల నుంచి మనుషులను పిలిపించుకొని వచ్చి భయభ్రాంతులను చేస్తూ తమకు విక్రయించిన స్థలంలో నిర్మాణ పనులు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆర్‌డిఒ వెంటనే స్పందించి తహశి ల్దారు సుబ్రమణ్యంరెడ్డితో మాట్లాడారు. ఇరువర్గాలకు నోటీసులు జారీ చేసి ఆ స్థలానికి సంబంధించిన పత్రాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని ఆర్డిఒ ఆదే శించారు. ఆర్‌డిఒ ఆదేశాల మేరకు రామ్‌నగర్‌లోని సర్వేనంబరు 968లో ఎవరు ప్రవేశించకుండా 145ఎ నోటీసులను జారీ చేశారు. ఈ మేరకు పోలీసులకు తహశిల్దారు సమాచారాన్ని పంపారు.

## అభయ ఆంజనేయస్వామికి విశేష పూజలు

బద్వేల్ అర్బన్, నవంబర్ 08 ప్రభాతవార్త



బద్వేలు పట్టణంలోని సిద్దవ టం రోడ్డులోని వెలసిన శ్రీ మహాల క్ష్మి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి అభయ ఆంజనేయస్వామి దేవాలయంలో కార్తీక మాసం పుర స్కరించుకొని మంగళవారం ఆల య అర్చకులు వీరేషాచార్యులు ఆ ధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకం ఆకుపూజ సింధూరం అర్చన కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించడం జరిగింది .కార్తీక మంగళవారం సందర్భంగా పలువురు భక్తులు ధ్వజ స్తంభాలు వద్ద కార్తీక దీపాలు వెలిగించి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ నిర్వాహకులు ప్రత్యేక తీర్థప్రసాదాలను అందజేశారు.

**అభయ ఆంజనేయస్వామిని దర్శించుకున్న మార్కెట్ యార్డు డైరెక్టర్ :**

మంగళవారం అభయ ఆంజనేయస్వామి వారిని మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ దర్శించుకున్నారు వారికి స్వామి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించి శాలువా పూలమాలతో సత్కరించడం జరిగింది. అనంతరం వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి స్వామి వారి ప్రత్యేక ప్రసాదాలను అందజే యడం జరిగింది. ఈ కార్యక్రమంలో పబ్బతి సాయి మేనేజర్ మాడుపూరి రమణ తో పాటు ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు .

## రైతు సంఘాలతో జీవనోపాధి మెరుగుపరుచుకోవచ్చు - ఏవో

రామాపురం.నవంబర్ 08 ప్రభాతవార్త



రైతులు సంఘాలుగా ఏర్ప డి జీవనోపాధి మెరుగుపరుచుకో వచ్చని మండల వ్యవసాయ అదికారి నాగమణి అన్నారు. మండ లంలోని రాచపల్లి సచివాలయం లో మంగళవారం జపాన్ అంత ర్జాతీయ సంస్థ ఆధ్వర్యంలో నేటి నీటి పారుదల అమల్లో భాగంగా గంగనేరు ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదర్భంగా ఆమె మాట్లాడుతూ గంగనేరు ప్రాజెక్ట్ కింద రెండు వేల ఎకరాలు ఆయకట్టు భూములు ఉన్నాయన్నారు. ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల అభివృద్ధి పథ కంలో భాగంగా గంగనేరు ప్రాజెక్ట్ కింద భూములు రైతులను జైక ఎన్జీవో సంస్థ తీసుకోవడం జరిగిందన్నారు. ఏపిఐఎల్ఐపికు ప్రాజెక్ట్ ఏపిడి మల్లిఖార్జున మాట్లా డుతూ రైతు ఆసక్తి సంఘం గ్రామ సమైఖ్య సంఘాలు ఏర్పడి అభివృద్ధికి ప్రణాళి కలు చేసుకోవడం జరుగుతుందన్నారు. వ్యవసాయ శాఖ సమన్వయంతో మార్కె టింగ్ శిక్షణ వర్క్ షాపులు నిర్వహణలో క్షేత్ర స్థాయి సందర్శనలు అధ్యయన యాత్రలో ఏర్పాటు చేస్తారనా న్నరు. ఆయుకట్టుదారులు ఉత్పత్తి ఆదాయాన్ని పెంచడం జరుగుతుందన్నారు. కార్యక్ర మంలో గ్రామనాయకులు రైతులు పాల్గొన్నారు.

## చంద్రగ్రహణం సందర్భంగా మూతపడ్డ ఆలయాలు

రాయచోటి అర్బన్.నవంబర్ 08 ప్రభాతవార్త



రాయచోటి పట్టణంలో చంద్రగ్రహణం సందర్భం గా పలు దేవాలయాలు మూతపడ్డాయి. శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి దేవాస్థానాన్ని, చెక్‌పోస్ట్ వద్ద గల శివాలయం, ఎస్ఎన్ కాలనీలోని సాయిబాబా గుడి, మాసాపేటలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ఆలయాలను మూసివేశారు. గ్రహణా నంతరం రాత్రి 7:30 నిమిషాలకు ఆలయ కమిటి చైర్మన్‌లు, సంబందిత ప్రధాన అర్చకులు దేవాలయాలలో మంత్రోచ్చరణ మద్య ఆలయాలను శుద్ది చేసి ప్రత్యేక గ్రహ శాంతి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులు ఆలయాలను సందర్శిం చి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకున్నారు.

## ప్రతిభకు పట్టం

– ఎస్సీ ఎస్టీ సెల్ మానిటరింగ్ మెంబర్‌గా తుమ్మల సురేష్

ఓబులవారిపల్లె, నవంబరు 8, ప్రభాతవార్త:



ఎన్నో సంవత్సరాలుగాదళితుల సమ స్యలు పరిష్కారం వారి అభ్యున్నతి కోసం అంబేద్కర్ సేవా సమితిలో పలు పదవు లు అధిరోహించి దళిత పక్షపాతిగా తనకం టూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న తుమ్మల సురేష్‌కు రాజంపేట డివిజన్ ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ డివిజ న్ కమిటీ మెంబర్‌గా సురేష్ ఎన్నిక పట్ల పలువురు దళిత నాయకులు, వైసీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం రాజంపేట ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కోదండరామిరెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ పదవికి సహకరించిన ఎంపీ, ఎమ్మెల్యే రైల్వేకోడూరు వైసీపీ నాయకులు తదితర దళితనాయకులకు కృతజ్ఞతా అభినందనలు తెలుపుతున్నామన్నారు.


## బద్వేలులో కుక్కలు, పందులు, కోతులు హల్‌చల్

జనవాసాల మధ్యలో యదేచ్ఛగా తిరుగుతున్న వైనం

భయాందోళనకు గురిచేస్తున్న పందులు, కుక్కలు – పట్టించుకోని అధికారులు

జనావాసాల నుండి తరలించాలని ఫిర్యాదులు

బద్వేలు, నవంబరు 07 ప్రభాతవార్త :



పట్టణంలో ఎక్కడ చూసినా పందులు, కుక్కలు, కోతులు హల్‌చల్ చేస్తూ భయాందోళనకు గురి చేస్తున్నాయి. ప్రధానంగా రోడ్ల మీద పందులు, కుక్కల బెడద రోజు రోజుకూ ఎక్కువవుతోంది. వీధులలో పందులు హడావుడి చేస్తుంటే, బజారులో కుక్కలు ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. పట్టణానికి చివరన ఉన్న వా ర్డుల్లో కోతులు హల్‌చల్ చేస్తున్నాయి. దీంతో ప్రజలు భయాందోళనకు గురవుతూ అధికారులకు విన్నవిస్తున్నా పట్టించుకోవడం లేదని మండి పడుతున్నారు. శివా నగర్, సుమిత్రా నగర్, కోట వీధి, మిద్దెలవారిపాళెం, శ్రీకృష్ణదేవరాయ నగర్, ఎన్జీవో కాలని, శివాలయం రోడ్, మహబూబ్ నగర్‌తో పాటు అనేక ప్రాంతాల్లో పందులు ఇళ్ల ముందే సంచరిస్తూ చిన్న పిల్లలు ఏవైనా వస్తువులు తీసుకుపోతుంటే వారి మీదికి దాడి చేస్తున్న పరిస్థితి ఏర్పడుతుంది. అక్కడే నివాసాలుగా చేసుకొని పందులు సంచరిస్తూ మురికి కుంటలలో యధేచ్ఛగా తిరుగుతూ ఉండడం వలన దోమలు, ఇతర కీటకాలు పెరిగిపోయి ప్రజలకు విష జ్వరాలు సోకే ప్రమాదం ఏర్పడింది. ఇదిలా ఉంటే ఇక కుక్కల పరిస్థితి చెప్పనవసరం లేదు. ఈ మధ్య కాలంలో ప్రజలపై దాడులు చేసి అనేక మందిని గాయపరిచిన సంఘటనలు చోటుచేసుకున్నాయి. కుక్కల దాడితో బెంబేలెత్తిపోయిన ప్రజలు మున్సిపల్ అధికారులకు అనేక మార్లు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక సిద్దవటం రోడ్‌లో మాంసం దుకాణాల వద్ద కుక్క ల బెడద ఉదయం, సాయంత్రం పూట ఎక్కువగా ఉండడంతో వాహనదారులకు ఇబ్బందిగా మారింది. వాహనదారులు ఏమాత్రం ఏమారారంటే ఖచ్చితంగా కుక్కల దాటికి గాయపడడం తథ్యం. వాహనం వస్తే ఎటువైపు అయినా చూశామంటే కుక్కల గుంపులో కిం దపడి గాయపడడం సాధారణంగా మారిం ది. గతంలో ఎన్నో సా ర్లు ఇలాంటి సంఘ టనలు చోటుచేసుకు న్నా అధికారులు ప ట్టించుకోలేదు. గుంపులు గుంపులుగా కుక్కలు వీదులలోను, బజారులోను హల్‌చ ల్ చేసి ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నా మున్సిపాలిటీ అధికారులు పట్టిం చుకోవడం లేదనే ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఇక కోతుల పరిస్థితి చెప్పనవసరం లేదు. ఏవైనా వస్తువులు తీసుకువెళుతుంటే మీదికి దూకి వస్తువులతో పాటు మనిషిని గాయపరిచే పరిస్థితి ఏర్పడింది. విద్యా నగర్, కోట వీధి, శివా నగర్, దూదేకుల వీధి, రామాంజనేయ నగర్‌తో పాటు పలు వీధులలో ఇదే పరిస్థితి. చిన్న పిల్లలు ఏదైనా తినుబండారాలు చేతిలో పట్టుకొని బయటికి రావాలంటేనే భయపడుతున్నారు. మున్సిపాలిటీలో కోతులు, పందులు, కుక్కల బెడద నుండి కాపాడాలని ప్రజలు ఇప్పటికే అనేక మార్లు విన్నవించారు. పందులు, కోతులను పట్టణానికి దూరంగా తరలించినా అవి యధావిధిగా తిరిగి పట్టణంలోకి వస్తున్నా యని వాపోతున్నారు. వీటిని పట్టణానికి దూరంగా తరలించాలని కోరుతున్నా అధికారులు నామ మాత్రపు చర్యలు చేపడుతున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చేయడం లేదని, ఏదైనా సంఘటన జరిగినపుడు మాత్రమే స్పందిస్తారు తప్ప మిగిలిన సమయాలలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.